జగన్ ప్రభుత్వంపై ప్రధాని నిప్పులు

▸ చెరకు రైతులను ఆదుకుంటామని హామీ

జగన్ పరిపాలనపై తాళ్లపాలెం సభలో ప్రధాని నరేంద్రమోదీ నిప్పులు చెరిగారు. తండ్రి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు (ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని ప్రస్తావిస్తూ)ను పూర్తి చేయలేకపోయిన కొడుకు అని విమర్శించారు. అనకాపల్లి జిల్లాలో చెరకు రైతులను ఆదుకోవడం లేదని, అందుకే వారు పంటలు వేయడం లేదని, దాంతో షుగర్ ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయన్నారు. ఎన్‌డీఏని గెలిపిస్తే చెరకు రైతులకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సభకు హాజరైన అశేష జనం





చంద్రబాబునాయుడు అభివాదం

ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అభివాదం

పోటెత్తిన ప్రజా గళం

తాళ్లపాలెం సభ సూపర్ సక్సెస్

ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సామాన్య ప్రజలు

▸ ప్రధాని మోదీ, చంద్రబాబునాయుడుల ప్రసంగాలకు విశేష స్పందన

▸ చెరకు రైతుల సమస్యలు ప్రస్తావించిన మోదీ

అనకాపల్లి/కశింకోట, మే 6 (ఆంధ్రజ్యోతి):

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ప్రజాగళం సభ విజయవంతమైంది. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఏర్పాటుచేసిన సభకు దేశ ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్తరాంధ్ర టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు నరేంద్రమోదీ, చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చారు. సాయంత్రం ఐదు గంటలకు మోదీ, చంద్రబాబు సభాస్థలికి వస్తారని ప్రకటించినా మధ్యాహ్నం మూడు గంటల నుంచే ప్రాంగణంలోకి జనం రాక ప్రారంభమైంది. ప్రధాని సభ కావడంతో సుమారు రెండు వేల మంది పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రత ఏర్పాటుచేశారు.


వివిధ ప్రాంతాల నుంచి సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించి, పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ప్రధాని మోదీ, చంద్రబాబు వచ్చే సమయానికి సభా ప్రాంగణం నిండిపోయింది. టీడీపీ అధినేత చంద్రబాబు విశాఖపట్నం నుంచి హెలికాప్టర్‌లో 5.20 గంటలకు సభాస్థలికి చేరుకున్నారు. ప్రధాని మోదీ రాజమహేంద్రవరం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో 5.40 గంటలకు ... మిగతా 8వ పేజీలో



ప్రధాని మోదీని సత్కరిస్తున్న చంద్రబాబునాయుడు



ఏటికొప్పాక బొమ్మను మోదీకి బహూకరిస్తున్న నాగబాబు



సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

ఉత్తరాంధ్రకు వైసీపీ ద్రోహం

▸ సుజల స్రవంతి, పోలవరం జగన్ పూర్తి చేయలేకపోయాడు

▸ విశాఖ భూములపై వైసీపీ నేతల కన్ను

▸ అసలు ఇక్కడ విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి పెత్తనం ఏమిటి?

▸ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

అనకాపల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూములపై వైసీపీ నేతలు కన్నేశారని, ఉత్తరాంధ్ర ప్రాంతంపై విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి పెత్తనం పెరిగిందని, ప్రశాంతతకు మారుపేరైన ఈ ప్రాంతాన్ని దోపిడీకి కేంద్రంగా చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలో సోమవారం రాత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు ఈ ప్రాంతంపై పెత్తనం చేయడమేమిటని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఉత్తరాంధ్రకు వైసీపీ నాయకులు ద్రోహం చేశారని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం పూర్తికాకుండా చేశాడని జగన్‌పై విరుచుకుపడ్డారు. ఉత్తరాంధ్ర అంటే బీసీలు గుర్తుకు వస్తారని, టీడీపీకి కంచుకోటగా ఉత్తరాంధ్ర నిలిచిందన్నారు. ఇప్పుడు జనసేన, టీడీపీ, బీజేపీ ... మిగతా 8వ పేజీలో

నేడు సీఎం జగన్ రాక



విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం నగరానికి రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం పాత గాజువాక జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో ప్రసంగించనున్నారు. సభ అనంతరం ఆరు గంటలకు అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని విజయవాడ వెళ్లిపోతారు. గాజువాకలో సీఎం సభ ఏర్పాట్లను సోమవారం వైసీపీ ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఇతర నేతలు సోమవారం పరిశీలించారు.

నేటి నుంచి హోమ్ ఓటింగ్

మొత్తం ఓటర్లు 1,523 మంది, 51 బృందాలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధులు (85 సంవత్సరాలు పైబడినవారు), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభం కానున్నది. ఈ హోమ్ ఓటింగ్ మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తారు. ఏ కారణంతోనైనా వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే తొమ్మిదో తేదీన మరో అవకాశం ఇవ్వనున్నారు. జిల్లాలో మొత్తం 1,523 మంది వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. భీమిలి నియోజకవర్గంలో 509 మంది, తూర్పులో 191, దక్షిణంలో 140, ఉత్తరంలో 249, పశ్చిమలో 163, గాజువాకలో 152, పెందుర్తిలో 119 మంది ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటింగ్ నిర్వహణకు మొత్తం 51 బృందాలను నియమించారు. ప్రతి బృందంలో ఏడుగురు (బీఎల్‌వో, గజిటెడ్ అధికారి, ఇంకుపెట్టే వ్యక్తి, ఓటరు వివరాలు నమోదుచేసే వ్యక్తి, పోలీస్, వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్) సభ్యులు ఉంటారు. హోమ్ ఓటింగ్‌కు ఒక బాక్సు తీసుకువెళతారు. ఆ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరఫున ఏజెంట్లు ఉండేందుకు అవకాశం కల్పించారు.

పెందుర్తిలోని ఓ ఇంట్లో రూ.9,99,500 స్వాధీనం

▸ సరైన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్

- 8వ పేజీలో

పోస్టల్ బ్యాలెట్‌లో కూటమి హవా?

▸ 80 శాతం ఉద్యోగులు అటు వైపే...

▸ జీతాలు సకాలంలో ఇవ్వకపోవడమే కారణం

▸ మళ్లీ వైసీపీ వస్తే ఉద్యోగ వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతుందనే ఆందోళన

▸ నిఘా వర్గాల అంచనా

▸ ఉన్నతాధికారులకు నివేదికలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి):

పోస్టల్ బ్యాలెట్‌లో కూటమి ఆధిక్యం కొనసాగుతోందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. జిల్లాలో ఉద్యోగం చేస్తూ ఇక్కడే ఓటు హక్కు కలిగిన 13,000 పైచిలుకు మందితోపాటు ఇక్కడ పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగినవారు 5,500 మంది ఉన్నారు. వీరందరికీ ఏయూ తెలుగు, ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన పోలింగ్ ఎనిమిదో తేదీ వరకూ కొనసాగనున్నది. ఆది, సోమవారాల్లో సుమారు పది వేల మంది తమ ఓటుహక్కుని వినియోగించుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళి ఎలా ఉందనే దానిపై నిఘా వర్గాలు పోలింగ్ కేంద్రం వద్ద ఆరా తీస్తున్నాయి. ఉద్యోగుల్లో దాదాపు 80 శాతం మంది కూటమి అభ్యర్థులకే ఓటు వేసినట్టు నిఘా వర్గాల అధికారులు, సిబ్బంది తమ ఉన్నతాధికారులకు నివేదించినట్టు సమాచారం. ప్రధానంగా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లించపోవడం, విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ సమయానికి అందకపోవడం...ప్రభుత్వం పట్ల వ్యతిరేకతకు కారణంగా గుర్తించినట్టు తెలిసింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తమను చిన్నచూపు చూస్తోందని, తామెంటో తెలియజేయాలనే ఉద్దేశంతోనే గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ మంది పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకుంటున్నారని నిఘా వర్గాలు గుర్తించినట్టు తెలిసింది. ప్రస్తుత ప్రభుత్వమే కొనసాగితే ఉద్యోగ వ్యవస్థకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందనే భావన నాటుకుపోవడమే కూటమి అభ్యర్థుల వైపు మొగ్గుచూపడానికి మరో కారణంగా నిఘావర్గాల సర్వేలో తేలినట్టు సమాచారం. ఇదిలావుంటే అధికార పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలంటూ ప్రలోభపెట్టేందుకు యత్నించినప్పటికీ చాలా మంది తిరస్కరించారని, దాంతో వారి నాడి అర్థమైపోయిందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.



ఏయూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వేచివున్న ప్రభుత్వ ఉద్యోగులు

ఉత్సాహంగా ఓటింగ్

▸ రెండో రోజు ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు 7,730 మంది

▸ నేడు, రేపు కూడా అవకాశం

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండో రోజైన సోమవారం కూడా ఉత్సాహంగా కొనసాగింది. ఏయూ తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్లలో ఉద్యోగులు ఓటేశారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి పోలింగ్ బూత్‌ల వద్దకు ఉద్యోగులు హాజరయ్యారు. ఆదివారంతో పోల్చితే సోమవారం ఉద్యోగులు ఎక్కువగా రావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. కొందరు ఉద్యోగుల పేర్లు పోస్టల్ బ్యాలెట్ జాబితాలో లేకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే ఫారం-12 అందజేశారు. ఇటువంటి వారికి మంగళ, బుధవారాల్లో ఓటు వేసే అవకాశం కల్పిస్తామని అధికారులు చెప్పారు. ఇంకా అంగన్‌వాడీ వర్కర్ల పేర్లు జాబితాలో కనిపించలేదు. దీంతో వారంతా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో ఫారం-12 ఇచ్చారు. జిల్లాలో పనిచేసి ఇక్కడే ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు 5,822 మంది, ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు 1,908 మంది ఓటు వేశారు. దీంతో రెండు రోజుల్లో కలిపి జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులు 8,944 (మొత్తం ఉద్యోగుల్లో 65.49 శాతం), ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు 3,044 (మొత్తం ఉద్యోగుల్లో 56.48 శాతం) ఓటు వేసినట్టు అధికారులు తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ ఏడీసీ కేఎస్ విశ్వనాథన్, ఇతర అధికారులు సందర్శించారు. కాగా ఓటర్లను కలుసుకునేందుకు పార్టీల అభ్యర్థులు విష్ణుకుమార్‌రాజు, కేకే రాజు, వీవీ లక్ష్మీనారాయణ తదితరులు వచ్చారు. ఇంకా ఓటు వేయనివారు, పోలీసులకు మంగళ, బుధవారాల్లో ఓటింగ్ సదుపాయం కల్పించారు.

అదానీ పోర్టులో ప్రతిష్టంభన



అదానీ పోర్టు ప్రతినిధులకు లేఖ ఇస్తున్న నిర్వాసిత కార్మికులు

▸ చర్చలకు చొరవ చూపని జిల్లా యంత్రాంగం

▸ డిమాండ్లపై అదానీ ప్రతినిధుల మౌనం

▸ లేఖ సమర్పించిన నిర్వాసిత కార్మికులు

▸ ముడి పదార్థాలు అందకపోవడంతో స్టీలు ప్లాంటుకు పెరుగుతున్న నష్టాలు

విశాఖపట్నం, మే 6 (ఆంధ్రజ్యోతి): అదానీ గంగవరం పోర్టులో ప్రతిష్టంభన కొనసాగుతోంది. నిర్వాసిత కార్మికుల సమ్మె కారణంగా 24 రోజులుగా ఆపరేషన్లు నిలిచిపోయాయి. దాంతో విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు బొగ్గు, లైమ్ స్టోన్ సరఫరా ఆగిపోయింది. ఈ వివాదంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చి, స్టీల్‌ప్లాంటుకు ముడి పదార్థాలు సరఫరా జరిగేలా జిల్లా యంత్రాంగం (కలెక్టర్, పోలీస్ కమిషనర్) సహకరించాలని, పోర్టు యాజమాన్యం కార్మికులతో చర్చలు జరపాలని ఆదేశించింది. వీటిని జిల్లా యంత్రాంగం పరిగణనలోకి తీసుకున్నట్టుగా ఎక్కడా రుజువులు లేవు. నిర్వాసిత కార్మికులను పోర్టు యాజమాన్యం చర్చలకు పిలుస్తుంటే...వారు కలెక్టర్ లేదా పోలీస్ కమిషనర్ సమక్షంలో చర్చలు నిర్వహిస్తే వస్తామని షరతు పెట్టారు. అలా చేయడంలో పోర్టు యాజమాన్యం విఫలమైంది. ఎన్నికల పనులు ఉన్నాయని అధికార యంత్రాంగం ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ముడి పదార్థాలు లేకపోవడంతో స్టీల్‌ప్లాంటు పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఈ 24 రోజుల కాలంలో సుమారుగా రూ.2 వేల కోట్ల నష్టాలను చూవి చూసింది. నిర్వాసిత కార్మికులు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద పోర్టు యాజమాన్యం నుంచి రూ.35 లక్షలు చొప్పున కోరుతుండగా అటు నుంచి స్పందన లేదు. తన స్వలాభం చూసుకున్న పోర్టు...స్టీల్ ప్లాంటును వేల కోట్ల రూపాయల నష్టాల్లోకి ... మిగతా 8వ పేజీలో

నియోజకవర్గంలో ఆదరణ భేష్

▸ జై భారత్ పార్టీ నార్త్ అభ్యర్థి లక్ష్మీనారాయణ



ప్రచారంలో యువకులతో లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 6: విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో విద్యావంతులు, యువత తనకు మద్దతు ఇస్తూ ఆదరిస్తున్నారని జై భారత్ పార్టీ అధినేత, ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి తన మేనిఫెస్టో బ్రోచర్లను పంపిణీ చేశారు. నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందిస్తానని ఈసందర్భంగా ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న లక్ష్మీనారాయణ గెలిపిస్తే చట్టసభ ద్వారా మరింత మంది యువత, పేదలకు న్యాయం చేకూరుతుందని భావిస్తూ ఆయనతో పాటు పలువురు ముందుకు నడిచారు. తనకు ప్రజలంతా మద్దతు ఇచ్చి టార్చిలైట్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని లక్ష్మీనారాయణ వారిని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

హుబ్బలి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6: ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా హుబ్బలి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 07387 నంబరు గల రైలు ఈనెల ఎనిమిది నుంచి జూన్ ఐదు వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12.05 గంటలకు హుబ్బలిలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.05 గంటలకు దువ్వాడ, శుక్రవారం రాత్రి 11.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరిగి ఈనెల 11 నుంచి జూన్ ఎనిమిది వరకు ప్రతి శనివారం రాత్రి 11.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3.08 గంటలకు దువ్వాడ, మంగళవారం ఉదయం 9.00 గంటలకు హుబ్బలి చేరుతుంది.

జనసేనను గెలిపించండి

అల్లిపురం, మే 6: నిస్వార్థంగా ప్రజాశ్రేయస్సు కోసం ఆవిర్భవించిన జనసేన పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సినీనటుడు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అన్నారు. సోమవారం దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజు ఆధ్వర్యంలో 32వ వార్డులో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నేరెళ్ల కోనేరు వద్ద నుంచి అల్లిపురం మార్కెట్, మెయిన్‌రోడ్డు, చలువతోట తదితర ప్రాంతాల్లో ఇంటిఇంటికి వెళ్లి గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి వంశీకృష్ణను గెలిపించాలని అభ్యర్థించారు. మార్కెట్‌లో వ్యాపారస్థులనుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కందుల బద్రినాథ్, కేదార్‌నాథ్, వార్డు జనసేన,టీడీపీ,బీజేపీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కూటమి విజయం తథ్యం'

సీతంపేట, మే 6: సార్వత్రిక జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. రామాటాకీస్ డౌన్ రోడ్డు శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ఈస్థితిలో ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటూ కూటమికి అండగా ఉంటామని చెపుతున్నారన్నారు. జగన్ రాజధాని, పోలవరం, ఉత్తరాంధ్ర సు జల స్రవంతి ప్రాజెక్టలను పట్టించుకోకుండా ప్రజను తప్పుతోవ పట్టించారనిరోపించారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేయ్యలేద న్నారు. ఉన్న పరిశ్రమలు మూతపడి యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్టాలకి తరలి పోయారన్నారు. రాష్ట్రం మద్యం అమ్మకాలు, డ్రగ్స్ దిగుమతిలో ముందుందని ఆయన ఎద్దేవా చే శారు. వైసీపీ నాయకులు విశాఖ జిల్లాలో అం తులేని భూ కుంభకోణాలకు పాల్పడ్డారన్నా రు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎం ఎస్ఎన్ మూర్తి, దండా గణేష్ పాల్గొన్నారు.



గ్రేటర్ 38వ వార్డులో వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం



జనసేనలో చేరిన యువకులు, మహిళలు

జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టండి

▸ సౌత్ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ

▸ జనసేనలో చేరికలు

పూర్ణామార్కెట్, మే 6: ఓటు అనే ఆయుధంతో జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం గ్రేటర్ 38వ వార్డు పరిధిలోని కనకమహాలక్ష్మిగుడి, పప్పులవీధి, టౌన్‌హాల్ రోడ్డు, గాంధీబొమ్మ, సోల్జర్‌పేట, కురుపాంమార్కెట్, వంసతరావు వీధి, చర్చిరోడ్డు, బంగారు షాపుల ప్రాంతాల్లో కూటమి శ్రేణులు, మహిళలతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర అప్పులోమునిగిపోయిందని విమర్శించారు. విశాఖ నగరం అభివృద్ధి పూర్తిగా నాశనం చేశారని విరుచుకుపడ్డారు. భూ దందాలు, ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు, మద్యం ద్వారా ప్రభుత్వం దోపీడీ చేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాల్లో అర్హులకు కోత, కరెంట్ చార్జీల భారం, నిత్యావసర సరుకుల ధరలభారం. గ్రేటర్ పరిధిలో ఆస్తి పన్నులు, చెత్తపన్నులపై చూపించిన శ్రద్ధ పాతనగరంలో కాలుష్య నిర్మూలనపై చూపలేదన్నవిషయాన్ని దక్షిణంలోని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ స్థితిలో ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కూటమి మేనిఫెస్టో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజామోదం పొందగా, జగన్ తన మేనిఫెస్టో ఫ్లాప్ అయిందన్నారు. విద్యా, వైద్యరంగాలను పూర్తి నాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. మండుటెండలో సైతం ఆయనకు వీధుల్లో తిలకం దిద్ది హారతులిచ్చారు. వ్యాపార వర్గాలతో పాటు ఆటో డ్రైవర్లు స్వచ్ఛందగా తమ మద్దతును తెలియచేశారు. ప్రతీ ఇంటి వద్ద భారీ స్పందన రావడంతో కూటమి శ్రేణులు దారిపొడవునా కేరింతలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి గోడే నరసింహాచారి, నాయకులు మజ్జి త్రినాథ్, చంద్రరావు, వెంకటప్పారావు, మూర్తి, బీజేపీ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రామారావు, జనసేన పార్టీ నాయకులు, మహిళలు, యువకులు , నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

30 వ వార్డులో చేరికలు

మహారాణిపేట: గ్రేటర్ 30 వ వార్డులో పిల్లా అప్పయ్యమ్మ యువజన సంఘం జాలారిపేటకు చెందిన యువకులు, మహిళలతో పాటు సుమారు వందకు పైగా కుటుంబాలు దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఆపార్టీలో చేరారు. రెల్లివీధిలోని కోడిపందాలవీధి ప్రాంతానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. కాలనీ అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, చిరంజీవి, గోపి, అప్పన్న, రాజు, ప్రసాద్ , మోహన్ హిమసాగర్, కార్తీక్ , భాస్కర్, అఖిల్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో తేజస్విని, విష్ణుకుమార్‌రాజుకుమార్తె శ్యామలాదీపిక



45వ వార్డులో కరపత్రాలు అందిస్తున్న తేజస్విని

కూటమి గెలుపుతోనే ప్రజా సమస్యల పరిష్కారం

▸ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని, ఉత్తరం అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామలాదీపిక ప్రచారం

అక్కయ్యపాలెం, మే 5: కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని విశాఖ ఎంపీ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి, హీరో బాలకృష్ణ కుమార్తె తేజస్విని, ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక అన్నారు. గ్రేటర్ 43, 44వ వార్డుల్లో టీడీపీ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి, బీసీ సెల్ రాష్ట ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్ సంయుక్త ఆధ్వర్యంలో వారిద్దరూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీభరత్‌ను, ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజులను గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్నాధపురంలోని అమ్మవారిని తేజస్విని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమం, అభివృద్ధి కచ్చితంగా అందరికీ లభిస్తాయన్నారు. అలాగే, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు ప్రజాసేవలో ముందుంటారన్నారు. ఎంపీగా శ్రీభరత్ గెలిపిస్తే పార్లమెంటులో గళమెత్తి విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాడుతారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి చొరవ తీసుకుంటారన్నారు. శ్రీ భరత్ ఏటా నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు చెప్పిన సూపర్ 6 పథకాలతో అన్ని వర్గాలు ఆనం దంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్ పాల్గొన్నారు.

45వ వార్డులో తేజస్విని ప్రచారం

టీడీపీ 45వ వార్డు అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో తేజస్విని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలంటూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా, ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయాలన్నారు. అందుకోసం కూటమి అభ్యర్థులైన విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీభరత్, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విష్ణుకుమార్ రాజులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌లో కొనసాగిన ప్రలోభాలు

▸ ఉద్యోగులకు నగదు పంపిణీచేసిన అధికార పార్టీ కార్యకర్తలు

▸ పోలీసుల అదుపులో ఇద్దరు.. ఒకరిపైనే కేసు నమోదు

పెదవాల్తేర్, మే 6: ఆంధ్ర విశ్వవిద్యాలయం హైస్కూలులో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో కొందరు రెండోరోజు సోమవారం కూడా ప్రలోభాలకు పాల్పడ్డారు. హైస్కూలు ప్రధాన గేటుకు ఎదురుగా ఏయూ క్వార్టర్స్ పరిసరాల్లో ఓటర్ల జాబితాల మేరకు ఉద్యోగులకు ఫోన్లుచేసి వివరాలు తీసుకున్నారు. ఈ క్రమంలో అక్కడిక్కడే కొందరికి సొమ్ములు పంపిణీచేయగా, మరికొందరికి ఫోన్‌పేలో బదిలీ చేశారు. అయితే సొమ్ములు తీసుకునే క్రమంలో పలువురు ఉద్యోగులు ఒకచోట గుమిగూడడంతో పోలీసులు వారిని చుట్టుముట్టి ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన విశాఖ ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే. రాజు వెనుకనున్న కొందరు వ్యక్తులు జోక్యం చేసుకోవడంతో ఒకరిని విడిచిపెట్టేశారు. కాగా రమణ అనే వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద రూ. 32వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనంచేసుకున్నారు. సెల్‌ఫోన్ నుంచి ఎంతమందికి ఫోన్ పే చేశారు అన్నది పరిశీలించారు. పోలీసుల సమాచారంపై ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బం ది వచ్చి నగదు, సెల్‌ఫోన్ తీసుకున్నారు. ఎవరెవరికి సొమ్ములు ఇచ్చారు? ఎవరి తరపున పంపకాలు తదితర వివరాలు తీసుకున్నారు. తరువాత మూడో పట్టణ పోలీసులు రమణ అనే వ్యక్తిపై కేసు నమోదు చే శారు. పోలింగ్ జరుగుతున్న ఉన్నత పాఠశాల ప్రాంతం, మెయిన్‌రోడ్‌పై పోలీ సులు మోహరించినా రాజకీయపార్టీల తర పున ఉద్యోగులకు ప్రలోభాలకు గురిచేయడం గమనార్హం.



పోలింగ్ కేంద్రం సమీపంలో ఓ వ్యక్తి చేతిలో నగదు

సంక్షేమానికి చిరునామా జగన్ పాలన

▸ వైసీపీ నార్త్ అభ్యర్థి కేకే రాజు



సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు

మురళీనగర్, మే 6 ; అన్ని వర్గాలు, మతాలకు సమానంగా సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందని వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పేర్కొన్నారు. సోమవారం 51వవార్డు మాధవధార ఉడాకాలనీలో గ్రాండ్ మిలాన్ ఫంక్షన్ హాలులో జరిగిన చర్చి పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సీఎం జగన్ 2019లో ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి పేదలను అనేక పథకాల ద్వారా ఆదుకుంటున్నారన్నారు. పాస్టర్ పాల్ సుధాకర్, పాస్టర్ శ్యామ్ అనంద్, పాస్టర్ పాల్ విక్టర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్సఝాన్సీ లక్ష్మి, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బొత్సఝాన్సీ మాట్లాడుతు, ప్రజల ముంగిటకే పాలనను అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పించిన వైసిపికి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.



అమ్మవారి పూజల్లో కేకే రాజు

వైసీపీలో జనసేన నాయకులు చేరిక

మురళీనగర్ బొత్స స్క్వేర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో 53వవార్డు నుంచి జనసేన నాయకులు వైసీపీలో చేరారు. కార్పొరేటరు బర్కత్ అలీ ఆధ్వర్యంలో జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన పలువురికి ఈ సందర్భంగా కేకే రాజు ఖండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల.వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే తైనాల.విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం రాత్రి 10 గంటలకు 50వవార్డులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో శిష్ట కరణ సామాజిక వర్గంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కె.కె.రాజు హాజరయ్యారు.

కంచరపాలెం: 48వ వార్డు పరిధి ఇందిరానగర్-3 గ్రామంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి మారువారం పండగ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు ఘటాలను ఊరేగించారు. ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైతన్య, తేజ, షణ్ముక్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన గంటా



చంద్రబాబుతో గంటా శ్రీనివాసరావు, సీఎం రమేష్, అనిత

విశాఖపట్నం, ఏప్రిల్ 7: అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో సోమవారం జరిగిన ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట అభ్యర్థి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం సభలో చంద్రబాబు గంటా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



గంటాను గెలిపించాలని కోరుతున్న చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

▸ జనసేన రాష్ట్ర కార్యదర్శి కె.నాగబాబు



అనకాపల్లి, మే 6 :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా అభివృద్ధి జరుగుతుందని జనసేన రాష్ట్ర కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. సోమవారం తాళ్లపాలెంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు కూల్చేశారన్నారు. ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. సామాన్యుల ఆస్తులకు రక్షణ లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చేశారన్నారు. రాష్ట్రంలో పాలన గాడిలో పడాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవసరమన్నారు.

విశాఖలో రౌడీల పాలన : ఎం. శ్రీభరత్

ప్రశాంతతకు మారుపేరైన విశాఖపట్నంలో వైసీపీ పాలనలో రౌడీలకు కేంద్రంగా మారిందని టీడీపీ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ అన్నారు. తాజాగా ఒక ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేయడం, తహసీల్దారు హత్యలే ఇందుకు నిదర్శనమన్నారు. విశాఖలోనే కాకుండా వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలకు భద్రత కరువయ్యిందన్నారు. ల్యాండ్, శాండ్ మాఫియా చెలరేగిపోతున్నాయని ఆరోపించారు. మద్యపానం నిషేధం విషయంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఐదేళ్ల క్రితం మద్యం ఆదాయం రూ.7 వేల కోట్లు ఉంటే.. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.25 వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. ధరలు పెంచేయడమే కాకుండా నాసిరకం మద్యాన్ని సరఫరా చేస్తూ ప్రజలప్రాణాలను హరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

పోటెత్తిన ప్రజా గళం

... 7వ పేజీ తరువాయి

విచ్చేశారు. మోదీకి హెలీప్యాడ్ వద్ద అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పీవీఎన్ మాధవ్‌లు స్వాగతం పలికారు. ప్రధాని మోదీ సభా వేదికపైకి వచ్చిన వెంటనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన రాష్ట్ర నాయకులు నాగబాబు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

అర్థగంటకు పైగా సాగిన ప్రధాని ప్రసంగం...

ముందుగా ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రంలో అధికార వైసీపీ పాలనపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ సాగించిన ప్రసంగానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆయన మాట్లాడుతున్నప్పుడు జనాలు నినాదాలు చేస్తూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో తండ్రి (వైఎస్ రాజశేఖర్‌రెడ్డి) శంకుస్థాపన చేసిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పనులను కొడుకు (జగన్మోహన్‌రెడ్డి) ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, అంటే దీన్నిబట్టి చూస్తే రైతుల పట్ల వైసీపీకి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అనకాపల్లి జిల్లాలో చెరకు రైతులు ఎక్కువగా ఉన్నారని, అటువంటి ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీలను మూతపడడంతో రైతులు కష్టాల పాలయ్యారన్నారు. వైఎస్ఆర్ పార్టీ అనగానే అందరికీ గుర్తుకువచ్చేది ఇసుక మాఫియా, భూదందా, లిక్కర్ స్కామ్‌లు అని ప్రధాని విమర్శలు గుప్పించిన సందర్భంలో ప్రజలు కేరింతలు కొట్టారు. నింగినంటాయి. సుమారు అర్థగంటకు పైగా సాగిన ప్రధాని ప్రసంగంలో రాష్ట్రంలో కూటమి, కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడితే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమని అన్నారు. మోదీ ప్రసంగం అనంతరం జరిగిన సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రసంగానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. చంద్రబాబు ప్రసంగంలో పదే పదే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేరును ప్రస్తావించడంతో సభకు హాజరైన జనం నుంచి విశేష స్పందన వచ్చింది. మోదీ, చంద్రబాబు ఉమ్మడి ఆధ్వర్యంలో జరిగిన సభ విజయవంతం అవడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది. కూటమి సభకు అనకాపల్లి కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నీ తానై వ్యవహరించి జనసమీకరణ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగబాబు, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, అరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, విజయనగరం టీడీపీ ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, జనసేన జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్, పాయకరావుపేట టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత, చోడవరం అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గణబాబు, టీడీపీ సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, బుద్ద నాగజగదీశ్వరరావు, బత్తుల తాతయ్యబాబు, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు వైసీపీ ద్రోహం

... 7వ పేజీ తరువాయి

కలిశాయని, ఉత్తరాంధ్ర క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తంచేశారు. కొన ఊపిరితో ఉన్న రాష్ట్రానికి మళ్లీ ఆక్సిజన్ ఎక్కించాల్సి ఉందని, బాగు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ బృహత్తరమైన యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మంచి మెజారిటీతో గెలిపించాలి..

ఉత్తరాంధ్రలోని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబునాయుడు కోరారు. సీఎం రమేశ్ రాజ్యసభ సభ్యునిగా పనిచేశాడని, వైసీపీ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తికి భాష రాదని, ఢిల్లీలో వీధులు కూడా తెలియవన్నారు. ఢిల్లీ తెలిసిన వ్యక్తి, కేంద్ర పెద్దలతో సన్నిహితంగా ఉండే వ్యక్తిని గెలిపిస్తే పెట్టుబడులు వస్తాయన్నారు. విశాఖపట్నం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీభరత్‌ను, అరకులోయ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతను, విజయనగరం అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించాలని ఆయనకోరారు.

అదానీ పోర్టులో ప్రతిష్టంభన

... 7వ పేజీ తరువాయి

నెట్టింది. దీనిపై స్టీల్ యాజమాన్యం పెద్దగా స్పందించడం లేదు. పోర్టు ప్రతినిధులను నిలదీయడం లేదు. ముందు ఆపరేషన్లు ప్రారంభించి ఆ తరువాత చర్చలు జరపాలని హైకోర్టు ఆదేశించింది. దీనిని ఏ వర్గమూ పాటించడం లేదు.

పోర్టు ప్రతినిధులకు లేఖ

సమ్మె చేస్తున్న నిర్వాసిత కార్మికులను పోర్టు ప్రతినిధులు సోమవారం కార్యాలయానికి పిలిచి మాట్లాడారు. డిమాండ్లపై ఎటువంటి హామీ ఇవ్వలేదు. ఏమి కావాలో లేఖ ఇస్తే అహ్మదాబాద్‌లోని కేంద్ర కార్యాలయానికి పంపిస్తామని, అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు నడుచుకుంటామని చెప్పారు. దాంతో తమకు వేతనంగా ఒక్కొక్కరికి రూ.36 వేలుఇవ్వాలని, బేసిక్ పే రూ.15 వేలు చేయాలని వారు కోరారు.అలాగైతే పనులకు వస్తామని స్పష్టంచేశారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కావాలని గతంలో రూ.50 లక్షలు కోరి, ఆ తరువాత ఫైనల్‌గా రూ.35 లక్షలైతే అంగీకారమని చెప్పామని, ఇప్పుడూఅదే మాటపై ఉన్నామని, ఈరెండింటిలో ఏదైనా తమకు ఆమోదమేననిఏవిషయమూ చెబితే వెంటనేవిధుల్లోకి వస్తామని లేఖ సమర్పించారు.

రెగ్యులర్ ఉద్యోగులను రప్పించని యాజమాన్యం

పోర్టులో 1,500 మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. వారితో ఆపరేషన్లు నడపవచ్చు. కానీ యాజమాన్యం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. వారంతా విధులకు వస్తామని చెబుతున్నా అంగీకరించడం లేదు. దాంతో వారు కూడా తమ వేతనాల సంగతి కూడాతేల్చాలని కోరుతున్నారు. వీరందరనీ సమావేశపరిచి అధికారికంగా చర్చలు జరపాల్సిన జిల్లా యంత్రాంగం ఏ ఒత్తిళ్లతో చొరవ చూపడం లేదో తెలియడం లేదు. నిర్లిప్తతవల్ల స్టీల్‌ప్లాంటు కోలుకోలేని నష్టాల్లో కూరుకుపోతోంది.

పెందుర్తిలోని ఓ ఇంట్లో రూ.9,99,500 స్వాధీనం

▸ ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్

పెందుర్తి, మే 6: ఎన్నికల నేపథ్యంలో ఓ ఇంట్లో ఉన్న రూ.9,99,500ను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (ఎఫ్ఎస్‌టీ) స్వాధీనం చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి సమీపంలోని లక్ష్మీపురంలో గల ఓ ఇంట్లో నగదు ఉంచినట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం ఎఫ్ఎస్‌టీకి సమాచారం అందించారు. ఈ మేరకు ఎఫ్ఎస్‌టీ అధికారి కొల్లి వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బంది లక్ష్మీపురంలో వ్యాపారవేత్త అయిన దంతులూరి ప్రశాంత్‌వర్మకు చెందిన ఇంట్లో తనిఖీలు చేపట్టారు. కప్ బోర్డులో భద్రపరిచిన బ్యాగును పరిశీలించగా అందులో రూ.9,99,500 నగదు ఉంది. అయితే ఈ నగదు తన మామ పదవీ విరమణకు సంబంధించినదని ప్రశాంత వర్మ తెలిపినా, అందుకు తగిన ఆధారాలను చూపకపోవడంతో సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును పెందుర్తి స్టేషన్‌కు అప్పగించారు. ఎఫ్ఎస్‌టీ అధికారి వెంకటరావు ఫిర్యాదు మేరకు సీఐ ఎల్.రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన నగదు రాజకీయ పార్టీకి చెందినదని నిర్ధారణ కాలేదని, రిటర్నింగ్ అధికారి (ఆర్వో) విచారణలో వివరాలు తెలుస్తాయని ఎఫ్ఎస్‌టీ అధికారి వెంకటరావు తెలిపారు.


కార్మిక నాయకులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ఉక్కు పోరాట కమిటీ నాయకుల ముందస్తు అరెస్టు

కూర్మన్నపాలెం, మే 6: అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలో సోమవారం సాయంత్రం టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన నేపథ్యంలో కూర్మన్నపాలెంలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కేఎస్ఎన్ రావులను దువ్వాడ, స్టీల్‌ప్లాంట్, గాజువాక పోలీసులు సోమవారం బలవంతంగా పెందుర్తి స్టేషన్‌కు తరలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఉన్నతాధికారు ఆదేశాల మేరకు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కార్మిక నాయకులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఉక్కు పోరాట కమిటీ నాయకులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ త్యాగాలతో సాధించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ కానివ్వబోమని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే తమ ధ్యేయమన్నారు. కార్మిక పోరాటాలను అణచివేతకు కేంద్రం ఎన్ని కుట్రలు చేసినా నేలకు కొట్టిన బంతుల్లా కార్మికులు ఉవ్వెత్తున పైకి లేస్తారన్నారు. మోదీ ప్రభుత్వం లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ రంగాలను విక్రయించేందుకు సిద్ధపడడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ఉక్కు కార్మికులు, నిర్వాసితులు ఉద్యమాలను ఉధృతం చేయాలని కోరారు.

సింధియా ప్రధాన రహదారిలో చురుగ్గా డివైడర్ నిర్మాణ పనులు

సింధియా, మార్చి 6: పారిశ్రామిక ప్రాంతంలోని హెచ్‌పీసీఎల్ ఆధునీకరణ పనుల్లో భాగంగా సింధియా నుంచి ఐఓసీఎల్ ప్రధాన రహదారిలో తొలగించిన డివైడర్ పునఃనిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు రోడ్డు మధ్యలో డివైడర్ లేకపోవడంతో తరచూ ప్రమాదాల బారిన పడేవారు. అయితే ఎట్టకేలకు సంబంధిత అధికారులు డివైడర్ పనులను మళ్లీ ప్రారంభించడం పట్ల పలువురు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్లపువానిపాలెంలో 'గంటా' సతీమణి శారద ప్రచారం


ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శారద, తదితరులు

గోపాలపట్నం, మే 6: ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 89వ వార్డు పరిధి.. భీమిలి నియోజకవర్గానికి చెందిన ఎల్లపువానిపాలెంలో టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సతీమణి శారద సోమవారం రాత్రి పలువురు తెలుగు మహిళలతో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి అందరూ దోహదపడాలని కోరారు. భీమిలి నియోజకవర్గ అభివృద్ధికి గంటా శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారన్నారు కూటమి అభ్యర్థుల విజయానికి కూటమి నేతలు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్‌తో పాటు మేనిఫెస్టోలోని పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం టీడీపీలో చేరిన పలువురు మహిళలకు టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, నాయకులు కె.సతీశ్‌కుమార్, బొడ్డేటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 22, వంకాయలు (తెలుపు) 14, వంకాయలు (నలుపు) 14, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 140, మునక్కాడలు (కిలో) 36, బరబాటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, క్రరపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	470
విజయనగరం	474
శ్రీకాకుళం	474

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	130
ఫారం ధర	--	150
విత్ స్కిన్	--	270
స్కిన్‌లెస్	--	280

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..


97వ వార్డు కార్మిక నగర్‌లో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు


పెదయాతపాలెం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పంచకర్ల

కార్మికులను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, మే 4: వైసీపీ ప్రభుత్వం కార్మికులను దగా చేసిందని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు మండిపడ్డారు. 97వ వార్డు పరిధి సుజాతనగర్ సమీపంలోని కార్మికనగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలంపై ఓటు వేసి అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు ఇసుకాసురల్లా మారి ఇసుకను దోచేసి భవన నిర్మాణ కూలీల పొట్ట కొట్టారన్నారు. దీంతో కార్మికులకు ఉపాధి లేక బతుకులు సాగించేందుకు నానాపాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బటన్ నొక్కుడుతో రూ.వంద ఇచ్చి రూ.వెయ్యి గుంజిన సీఎం జగన్‌కు కార్మికులంతా ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం జగన్‌కు బై.. బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాగా పంచకర్లకు అడుగడుగునా ప్రజలు పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సేనాపతి వసంత శంకరరావు, నాయకులు సేనాపతి సోమశేఖర్, కిశోర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయంతోనే రాష్ట్రానికి భవిత

సబ్బవరం: ఎన్నికల్లో కూటమి విజయంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని జనసేన 'పెందుర్తి' అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. మండలంలోని బంగారమ్మపాలెం, చినబంగారమ్మపాలెం, యాతపాలెం, ఆరిపాక, లగిశెట్టిపాలెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో పూర్తిగా మద్యనిషేధాన్ని అమలు చేసిన తర్వాతే 2024లో ఓట్లు అడిగేందుకు ప్రజల ముందుకు వస్తానని బీరాలు పలికిన సీఎం జగన్ ఇప్పుడు ఏం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. గ్రామాల్లో నాసిరకం మద్యం ఏరులై పారుతుందని, దీనిని తాగి ఎంతోమంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నాయకులు లోకల్ అంటూ తాము చేసిందేమిటో ప్రజలకు చెప్పాలన్నారు. వైసీపీ పాలనలో ఆ పార్టీకి చెందినవారే బాగుపడ్డారని, ప్రజలంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యలన్నింటినీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ సహకారంతో చిత్తశుద్ధితో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శరగడం రాము, ఆడారి నాగరాజు, వెంకట్, రమేశ్‌రాజు, చినరాజు, దొడ్డి ప్రకాశ్, కన్నంనాయుడు, పైడింనాయుడు, బంగారయ్య, ఇందలి రమణ, తదితరులు పాల్గొన్నారు.


గోపాలపట్నంలో ప్రచారంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్


52వ వార్డులో ఓటరుకు మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేస్తున్న ఆడారి మాలతి

'పశ్చిమ'ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

సాధ్యం కాని హామీలతో టీడీపీ మేనిఫెస్టో
వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, మే 6: ఒక్క అవకాశం ఇస్తే 'పశ్చిమ'ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 89వ వార్డు పరిధి కొత్తపాలెంలోని డీఏఆర్ నగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పదవి లేకపోయినా నియోజకవర్గ ఇన్‌చార్జిగా 'పశ్చిమ'లోని అన్ని వార్డుల్లో సుమారు రూ.230 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ అనేక పథకాలను అమలు చేస్తే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రచారం చేసిన టీడీపీ నేతలు ఇప్పుడు సాధ్యం కాని హామీలను మేనిఫెస్టోలో చేర్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వైసీపీ పాలనలో దళారీ వ్యవస్థ లేకుండా పూర్తిగా పారదర్శకమైన పాలన అందిందని, ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత తమదేనన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని ఆనంద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపి, కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, నాయకులు దొడ్డి కిరణ్, ఎ.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


59వ వార్డులో ప్రచారం చేస్తున్న పీలా రమాకుమారి

ఆడారికి మద్దతుగా బెహరా ప్రచారం

వైసీపీ 'పశ్చిమ' ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ 92వ వార్డు పరిధి శ్రీరామ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్, వైసీపీ గోపాలపట్నం మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ఎన్నికల ప్రచారం చేశారు. 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

మర్రిపాలెంలో 'ఆడారి' సతీమణి..

ఎన్.ఎ.డి. జంక్షన్: జీవీఎంసీ 52వ వార్డు పరిధి మర్రిపాలెం వుడా లేఅవుట్, శివానగర్, ఎఫ్‌సీఐ గొడౌన్ పరిసర ప్రాంతాల్లో ఆధ్వర్యంలో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి మాలతి ప్రచారం చేశారు. పశ్చిమ సమన్వయకర్తగానే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన తన భర్తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతారన్నారు. అందువల్ల ఎమ్మెల్యేగా తన భర్తను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించవలసిందిగా ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తన సొంత నిధులతో ఎంతోమంది అభాగ్యులకు ఆనంద్‌కుమార్ ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నారని, ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీధర్, నాయకులు ఆల్ల్యా కృష్ణ, మారుతి, పద్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

59వ వార్డులో ఆనంద్‌కుమార్ సోదరి..

మల్కాపురం: ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ 59వ వార్డులో ఆయన సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ హయాంలోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ అమలు చేస్తారన్నారు. ఆనంద్ కుమార్‌ను గెలిపిస్తే పశ్చిమను మరింతగా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


91వ వార్డులో హారతిచ్చి గణబాబుకు స్వాగతం పలుకుతున్న మహిళలు


ప్రచారంలో భాగంగా బడ్డీ కొట్టు వద్ద టిఫిన్ తింటున్న గణబాబు

కూటమి ప్రభుత్వం వస్తే యువతకు ఉద్యోగాలు

తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, పి.గణబాబు

గోపాలపట్నం, మే 6: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహపడాలని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పథకాలతో మేలు జరుగుతుందని అన్నారు. 91వ వార్డు పరిధి రామకృష్ణానగర్, నేతాజీ వీధి, రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మార్చారని మండిపడ్డారు. నగరంలో భూ దందాలు, హత్యా రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు ఇప్పటివరకు లబ్ధిదారులకు అందకపోవడం దారుణమన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపి వారిని వైసీపీ సర్కారు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు శ్రేయస్సు కోసం రూపొందించిన కూటమి మేనిఫెస్టో వల్ల అన్ని వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, స్వయం సహాయక సంఘాలకు లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను అందిస్తామన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్‌ను గెలిపించవలసిందిగా గణబాబు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించడంతో పాటు మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం 'కోరమాండల్' వంద వీల్ చైర్లు అందజేత

మల్కాపురం, మే 6: ఎన్నికల నిర్వహణలో భాగంగా దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున విజ్ఞప్తి మేరకు కోరమాండల్ ఎరువుల కర్మాగారం యాజమాన్యం వంద వీల్ చైర్లను సోమవారం అందజేసింది. కోరమాండల్ రిక్రియేషన్ సెంటర్‌లో వీటిని జిల్లా పరిపాలన విభాగం అధికారులు వి.రమామణి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధికారి సునీత లకు కోరమాండల్ కంపెనీ ప్రెసిడెంట్ (హెడ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్) అమీర్ అల్వీ, యూనిట్ హెడ్ ఎం.జ్ఞానసుందరం, డీజీఎం (హెచ్‌ఆర్) రెడ్డిపల్లి శ్రీనివాసరావులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు సీఎస్సార్ అధికారులు పాల్గొన్నారు.


అధికారులకు వీల్ చైర్లు అందజేస్తున్న 'కోరమాండల్' ప్రతినిధులు

'వైసీపీకి అండగా మైనారిటీలు'

ఎన్.ఎ.డి జంక్షన్, మే 6: రాష్ట్రంలో క్రిస్టియన్, మైనారిటీలంతా వైసీపీకి ఎప్పుడూ అండగా ఉంటారని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనాక్ గౌరా అన్నారు. మర్రిపాలెం వుడా లేఅవుట్ వద్దనున్న వైసీపీ కార్యాలయంలో పాస్టర్ల సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఎప్పుడూ మైనారిటీల సంక్షేమనాకి కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనలేక కూటమిగా ఏర్పడి వైసీపీని ఓడించేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారన్నారు. మీకు మంచి జరిగితే ఓటు వేయమని జగన్ ప్రజలకు అడుగుతుంటే, అమలు కాని పథకాలను ఇస్తామంటూ ఎన్నికల్లో గెలుపొందేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో వైసీపీ పశ్చిమ పరిశీలకులు ఎస్ఏ రెహమాన్, పేడాడ రమణకుమారి, తదితరులు పాల్గొన్నారు.


పల్లా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మినీ వ్యాన్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ ప్రతినిధులు

కూటమి విజయంతోనే ప్రజలకు మేలు

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే 6: కూటమి విజయంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక మినీ వ్యాన్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో పల్లాను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నియంత పాలన వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగాన్ని నాశనం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శించారు. రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోలో ఎన్నో ఆకర్షనీయ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని పల్లా పేర్కొన్నారు. విశాఖ ఎంపీగా భరత్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు రామంజనేయులు, నాయుడు, అప్పారావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా గాజువాక నోవాస్‌లో పల్లా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్నారు. వైసీపీ హయాంలో సామాన్యులతో పాటు వ్యాపారులు, అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురయ్యారన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

85వ వార్డులో పల్లా సోదరుడు ప్రచారం

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ అండమాన్ కొండయ్యవలస, పరిసర ప్రాంతాల్లో సోమవారం టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సోదరుడు శంకరరావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడంతో పాటు కూటమి అభ్యర్థులకు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గవర సోమశేఖర్, పి.వసంతరావు, కత్తి తిలక్, కోసూరి తాతారావు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.


గాజువాక నోవాస్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు

ముగిసిన శ్రీవారి కుంభాభిషేక ఉత్సవాలు


కుంభాభిషేక పూజల్లో పాల్గొన్న టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తేజస్విని, తదితరులు

కూర్మన్నపాలెం, మే 6: ఏడుకొండలవాడా, వేంకటరమణా, గోవిందా.. గోవిందా అంటూ 88వ వార్డు పరిధి వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవారి కుంభాభిషేక ఉత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిశాయి. ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామి, వాసుస్వామిల పర్యవేక్షణలో స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, తీర్థ గోష్ఠి, మహా పూర్ణాహుతి, అర్చన, హోమాలు జరిపారు. ఈ పూజల్లో టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తేజస్విని దంపతులు, గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, లావణ్య దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం చేపట్టిన అన్న సమారాధనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. పలువురు మహిళలు అన్నమాచార్యుని భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్, పద్మజ, వీవీ కృష్ణారావు, రాజ్యలక్ష్మి, శాంతి, మోహిత్, శ్రీను, సునీల్, గణేశ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ధర్నా


ఉక్కు ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఇంటక్ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, మే 6: స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలంటూ ఇంటక్ ఉక్కు అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించాలంటూ ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద సోమవారం ఇంటక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారంలో శ్రమించి పనిచేస్తున్న ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం భావ్యం కాదన్నారు. ఉత్పత్తి పెంచేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉన్నా యాజమాన్యం అందుకు సరిపడే వనరులను సమకూర్చడం లేదన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేసే చర్యలను యాజమాన్యం మానుకోవాలన్నారు. అనంతరం సీజీఎం (వర్క్స్) స్తోభితో సమావేశమై సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొవిరి అవతారం, వేణువర్మ, రమణమూర్తి, వేణుబాబు, నాయుడు, కొమ్ము ప్రసాద్, దేముడు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యమే జీతాలు చెల్లించాలి

స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులకు కొంతమంది కాంట్రాక్టర్లు జీతాలు సరిగ్గా చెల్లించడం లేదని, అందువల్ల ఆయా కార్మికులకు యాజమాన్యమే జీతాలు చెల్లించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. ప్లాంట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది కాంట్రాక్టర్లు పీఎఫ్, ఈఎస్‌ఐ సరిగ్గా చెల్లించడం లేదన్నారు. ఇటువంటి కాంట్రాక్టర్లపై యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల ప్రమాద బీమాను రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నమ్మి సింహాద్రి, నరేంద్ర, చీపురుపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండెమ్మ మారువారం పండుగ

పెందుర్తి-రూరల్, మే 6: మండలంలోని చింతలఅగ్రహారం, గవరపాలెం గ్రామాల ప్రజల ఆరాధ్య దైవం బండెమ్మ మాత మారువారం పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో త్రిమాత ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు మొక్కు బడుల కింద సమర్పించిన ప్రతిమలు, పూజా సామగ్రిని మంగళవాయిద్యాల నడుమ ఊరేగించి ఇక్కడి నీటి కొలనులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దాల శ్రీనివాసరావు, సర్పంచ్ దాడి గోపీ అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కాళ్ల వరలక్ష్మి, మాజీ సర్పంచులు పి.వెంకటరమణ, ఆళ్ల తాతారావు, పి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఆదరణ భేష్

» జై భారత్ పార్టీ నార్త్ అభ్యర్థి లక్ష్మీనారాయణ



ప్రచారంలో యువకులతో లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 6: విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో విద్యావంతులు, యువత తనకు మద్దతు ఇస్తూ ఆదరిస్తున్నారని జై భారత్ పార్టీ అధినేత, ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి తన మేనిఫెస్టో బ్రోచర్లను పంపిణీ చేశారు. నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందిస్తానని ఈసందర్భంగా ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న లక్ష్మీనారాయణ గెలిపిస్తే చట్టసభ ద్వారా మరింత మంది యువత, పేదలకు న్యాయం చేకూరుతుందని భావిస్తూ ఆయనతో పాటు పలువురు ముందుకు నడిచారు. తనకు ప్రజలంతా మద్దతు ఇచ్చి టార్చిలైట్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని లక్ష్మీనారాయణ వారిని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

హుబ్బలి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైలు

విశాఖపట్నం, మే 6: ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా హుబ్బలి, నహర్లగున్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 07387 నంబరు గల రైలు ఈనెల ఎనిమిది నుంచి జూన్ ఐదు వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12.05 గంటలకు హుబ్బలిలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.05 గంటలకు దువ్వాడ, శుక్రవారం రాత్రి 11.00 గంటలకు నహర్లగున్ చేరుతుంది. తిరిగి ఈనెల 11 నుంచి జూన్ ఎనిమిది వరకు ప్రతి శనివారం రాత్రి 11.00 గంటలకు నహర్లగున్‌లో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3.08 గంటలకు దువ్వాడ, మంగళవారం ఉదయం 9.00 గంటలకు హుబ్బలి చేరుతుంది.

జనసేనను గెలిపించండి

అల్లిపురం, మే 6: నిస్వార్థంగా ప్రజాశ్రేయస్సు కోసం ఆవిర్భవించిన జనసేన పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సినీనటుడు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అన్నారు. సోమవారం దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా కార్పొరేటర్, జనసేన నాయకులు కందుల నాగరాజు ఆధ్వర్యంలో 32వ వార్డులో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నేరెళ్ల కోనేరు వద్ద నుంచి అల్లిపురం మార్కెట్, మెయిన్‌రోడ్డు, చలువతోట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి వంశీకృష్ణను గెలిపించాలని అభ్యర్థించారు. మార్కెట్‌లో వ్యాపారస్థులనుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో కందుల బద్రినాథ్, కేదార్‌నాథ్, వార్డు జనసేన,టీడీపీ,బీజేపీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కూటమి విజయం తథ్యం'

సీతంపేట, మే 6: సార్వత్రిక జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. రామాటాకీస్ డౌన్ రోడ్డు శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ఈస్థితిలో ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటూ కూటమికి అండగా ఉంటామని చెపుతున్నారన్నారు. జగన్ రాజధాని, పోలవరం, ఉత్తరాంధ్ర సు జల స్రవంతి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ప్రజను తప్పుతోవ పట్టించారనిరోపించారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేయ్యలేద న్నారు. ఉన్న పరిశ్రమలు మూతపడి యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్టాలకి తరలి పోయారన్నారు. రాష్ట్రం మద్యం అమ్మకాలు, డ్రగ్స్ దిగుమతిలో ముందుందని ఆయన ఎద్దేవా చే శారు. వైసీపీ నాయకులు విశాఖ జిల్లాలో అం తులేని భూ కుంభకోణాలకు పాల్పడ్డారన్నా రు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎం ఎస్ఎన్ మూర్తి, దండా గణేష్ పాల్గొన్నారు.



గ్రేటర్ 38వ వార్డులో వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం



జనసేనలో చేరిన యువకులు, మహిళలు

జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టండి

» సౌత్ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ

» జనసేనలో చేరికలు

పూర్ణామార్కెట్, మే 6: ఓటు అనే ఆయుధంతో జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం గ్రేటర్ 38వ వార్డు పరిధిలోని కనకమహాలక్ష్మిగుడి, పప్పులవీధి, టౌన్‌హాల్ రోడ్డు, గాంధీబొమ్మ, సోల్జర్‌పేట, కురుపాంమార్కెట్, వంసతరావు వీధి, చర్చిరోడ్డు, బంగారు షాపుల ప్రాంతాల్లో కూటమి శ్రేణులు, మహిళలతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర అప్పులోమునిగిపోయిందని విమర్శించారు. విశాఖ నగరం అభివృద్ధి పూర్తిగా నాశనం చేశారని విరుచుకుపడ్డారు. భూ దందాలు, ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు, మద్యం ద్వారా ప్రభుత్వం దోపిడీ చేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాల్లో అర్హులకు కోత, కరెంట్ చార్జీల భారం, నిత్యావసర సరుకుల ధరలభారం. గ్రేటర్ పరిధిలో ఆస్తి పన్నులు, చెత్తపన్నులపై చూపించిన శ్రద్ధ పాతనగరంలో కాలుష్య నిర్మూలనపై చూపలేదన్నవిషయాన్ని దక్షిణంలోని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ స్థితిలో ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కూటమి మేనిఫెస్టో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజామోదం పొందగా, జగన్ తన మేనిఫెస్టో ఫ్లాప్ అయిందన్నారు. విద్యా, వైద్యరంగాలను పూర్తి నాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. మండుటెండలో సైతం ఆయనకు వీధుల్లో తిలకం దిద్ది హారతులిచ్చారు. వ్యాపార వర్గాలతో పాటు ఆటో డ్రైవర్లు స్వచ్ఛందగా తమ మద్దతును తెలియ చేశారు. ప్రతీ ఇంటి వద్ద భారీ స్పందన రావడంతో కూటమి శ్రేణులు దారిపొడవునా కేరింతలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి గోడే నరసింహాచారి, నాయకులు మజ్జి త్రినాథ్, చంద్రరావు, వెంకటప్పారావు, మూర్తి, బీజేపీ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రామారావు, జనసేన పార్టీ నాయకులు, మహిళలు, యువకులు , నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

30 వ వార్డులో చేరికలు

మహారాణిపేట: గ్రేటర్ 30 వ వార్డులో పిల్లా అప్పయ్యమ్మ యువజన సంఘం జాలారిపేటకు చెందిన యువకులు, మహిళలతో పాటు సుమారు వందకు పైగా కుటుంబాలు దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఆపార్టీలో చేరారు. రెల్లివీధిలోని కోడిపందాలవీధి ప్రాంతానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. కాలనీ అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, చిరంజీవి, గోపి, అప్పన్న, రాజు, ప్రసాద్ , మోహన్ హిమసాగర్, కార్తీక్ , భాస్కర్, అఖిల్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో తేజస్విని, విష్ణుకుమార్‌రాజుకుమార్తె శ్యామలాదీపిక



45వ వార్డులో కరపత్రాలు అందిస్తున్న తేజస్విని

కూటమి గెలుపుతోనే ప్రజా సమస్యల పరిష్కారం

» ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని, ఉత్తరం అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామలాదీపిక ప్రచారం

అక్కయ్యపాలెం, మే 5: కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని విశాఖ ఎంపీ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి, హీరో బాలకృష్ణ కుమార్తె తేజస్విని, ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక అన్నారు. గ్రేటర్ 43, 44వ వార్డుల్లో టీడీపీ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి, బీసీ సెల్ రాష్ట ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్ సంయుక్త ఆధ్వర్యంలో వారిద్దరూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీభరత్‌ను, ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజులను గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్నాధపురంలోని అమ్మవారిని తేజస్విని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమం, అభివృద్ధి కచ్చితంగా అందరికీ లభిస్తాయన్నారు. అలాగే, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు ప్రజాసేవలో ముందుంటారన్నారు. ఎంపీగా శ్రీభరత్ గెలిపిస్తే పార్లమెంటులో గళమెత్తి విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాడుతారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి చొరవ తీసుకుంటారన్నారు. శ్రీ భరత్ ఏటా నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు చెప్పిన సూపర్ 6 పథకాలతో అన్ని వర్గాలు ఆనం దంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్ పాల్గొన్నారు.

45వ వార్డులో తేజస్విని ప్రచారం

టీడీపీ 45వ వార్డు అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో తేజస్విని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలంటూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా, ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయాలన్నారు. అందుకోసం కూటమి అభ్యర్థులైన విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీభరత్, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విష్ణుకుమార్ రాజులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఓటింగ్‌లో కొనసాగిన ప్రలోభాలు

» ఉద్యోగులకు నగదు పంపిణీచేసిన అధికార పార్టీ కార్యకర్తలు

» పోలీసుల అదుపులో ఇద్దరు.. ఒకరిపైనే కేసు నమోదు

పెదవాల్తేర్, మే 6: ఆంధ్ర విశ్వవిద్యాలయం హైస్కూలులో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో కొందరు రెండోరోజు సోమవారం కూడా ప్రలోభాలకు పాల్పడ్డారు. హైస్కూలు ప్రధాన గేటుకు ఎదురుగా ఏయూ క్వార్టర్స్ పరిసరాల్లో ఓటర్ల జాబితాల మేరకు ఉద్యోగులకు ఫోన్లుచేసి వివరాలు తీసుకున్నారు. ఈ క్రమంలో అక్కడిక్కడే కొందరికి సొమ్ములు పంపిణీచేయగా, మరికొందరికి ఫోన్‌పేలో బదిలీ చేశారు. అయితే సొమ్ములు తీసుకునే క్రమంలో పలువురు ఉద్యోగులు ఒకచోట గుమిగూడడంతో పోలీసులు వారిని చుట్టుముట్టి ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన విశాఖ ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే. రాజు వెనుకనున్న కొందరు వ్యక్తులు జోక్యం చేసుకోవడంతో ఒకరిని విడిచిపెట్టేశారు. కాగా రమణ అనే వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద రూ. 32వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనంచేసుకున్నారు. సెల్‌ఫోన్ నుంచి ఎంతమందికి ఫోన్ పే చేశారు అన్నది పరిశీలించారు. పోలీసుల సమాచారంపై ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బం ది వచ్చి నగదు, సెల్‌ఫోన్ తీసుకున్నారు. ఎవరెవరికి సొమ్ములు ఇచ్చారు? ఎవరి తరఫున పంపకాలు తదితర వివరాలు తీసుకున్నారు. తరువాత మూడో పట్టణ పోలీసులు రమణ అనే వ్యక్తిపై కేసు నమోదు చే శారు. పోలింగ్ జరుగుతున్న ఉన్నత పాఠశాల ప్రాంతం, మెయిన్‌రోడ్‌పై పోలీ సులు మోహరించినా రాజకీయపార్టీల తర ఫున ఉద్యోగులకు ప్రలోభాలకు గురిచేయడం గమనార్హం.



పోలింగ్ కేంద్రం సమీపంలో ఓ వ్యక్తి చేతిలో నగదు

సంక్షేమానికి చిరునామా జగన్ పాలన

» వైసీపీ నార్త్ అభ్యర్థి కేకే రాజు

మురళీనగర్, మే 6 ; అన్ని వర్గాలు, మతాలకు సమానంగా సంక్షేమఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందని వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పేర్కొన్నారు. సోమవారం 51వవార్డు మాధవధార ఉడాకాలనీలో గ్రాండ్ మిలాన్ ఫంక్షన్ హాలులో జరిగిన చర్చి పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సీఎం జగన్ 2019లో ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి పేదలను అనేక పథకాల ద్వారా ఆదుకుంటున్నారన్నారు. పాస్టర్ పాల్ సుధాకర్, పాస్టర్ శ్యామ్ అనంద్, పాస్టర్ పాల్ విక్టర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్సఝాన్సీ లక్ష్మి, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బొత్సఝాన్సీ మాట్లాడుతు, ప్రజల ముంగిటకే పాలనను అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పించిన వైసిపికి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేకే రాజు



అమ్మవారి పూజల్లో కేకే రాజు

వైసీపీలో జనసేన నాయకులు చేరిక

మురళీనగర్ బొత్స స్క్వేర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో 53వవార్డు నుంచి జనసేన నాయకులు వైసీపీలో చేరారు. కార్పొరేటరు బర్కత్ అలీ ఆధ్వర్యంలో జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన పలువురికి ఈ సందర్భంగా కేకే రాజు ఖండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల.వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే తైనాల.విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం రాత్రి 10 గంటలకు 50వవార్డులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో శిష్ట కరణ సామాజిక వర్గంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కెకె.రాజు హాజరయ్యారు.

కంచరపాలెం: 48వ వార్డు పరిధి ఇందిరానగర్-3 గ్రామంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి మారువారం పండగ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు ఘటాలను ఊరేగించారు. ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైతన్య, తేజ, షణ్ముక్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన గంటా



చంద్రబాబుతో గంటా శ్రీనివాసరావు, సీఎం రమేష్, అనిత

విశాఖపట్నం, ఏప్రిల్ 7: అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో సోమవారం జరిగిన ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట అభ్యర్థి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం సభలో చంద్రబాబు గంటా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



గంటాను గెలిపించాలని కోరుతున్న చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

» జనసేన రాష్ట్ర కార్యదర్శి కె.నాగబాబు



అనకాపల్లి, మే 6 :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా అభివృద్ధి జరుగుతుందని జనసేన రాష్ట్ర కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. సోమవారం తాళ్లపాలెంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు కూల్చేశారన్నారు. ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. సామాన్యుల ఆస్తులకు రక్షణ లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చేశారన్నారు. రాష్ట్రంలో పాలన గాడిలో పడాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవసరమన్నారు.

విశాఖలో రౌడీల పాలన : ఎం. శ్రీభరత్

ప్రశాంతతకు మారుపేరైన విశాఖపట్నంలో వైసీపీ పాలనలో రౌడీలకు కేంద్రంగా మారిందని టీడీపీ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ అన్నారు. తాజాగా ఒక ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేయడం, తహసీల్దారు హత్యలే ఇందుకు నిదర్శనమన్నారు. విశాఖలోనే కాకుండా వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజలకు భద్రత కరువయ్యిందన్నారు. ల్యాండ్, శాండ్ మాఫియా చెలరేగిపోతున్నాయని ఆరోపించారు. మద్యపానం నిషేధం విషయంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఐదేళ్ల క్రితం మద్యం ఆదాయం రూ.7 వేల కోట్లు ఉంటే.. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.25 వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. ధరలు పెంచేయడమే కాకుండా నాసిరకం మద్యాన్ని సరఫరా చేస్తూ ప్రజలప్రాణాలను హరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

పోటెత్తిన ప్రజా గళం

... 7వ పేజీ తరువాయి

విచ్చేశారు. మోదీకి హెలిప్యాడ్ వద్ద అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పీవీఎన్ మాధవ్‌లు స్వాగతం పలికారు. ప్రధాని మోదీ సభా వేదికపైకి వచ్చిన వెంటనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన రాష్ట్ర నాయకులు నాగబాబు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

అర్ధగంటకు పైగా సాగిన ప్రధాని ప్రసంగం...

ముందుగా ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రంలో అధికార వైసీపీ పాలనపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ సాగించిన ప్రసంగానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆయన మాట్లాడుతున్నప్పుడు జనాలు నినాదాలు చేస్తూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో తండ్రి (వైఎస్ రాజశేఖర్‌రెడ్డి) శంకుస్థాపన చేసిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం పనులను కొడుకు (జగన్మోహన్‌రెడ్డి) ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, అంటే దీన్నిబట్టి చూస్తే రైతుల పట్ల వైసీపీకి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. అనకాపల్లి జిల్లాలో చెరకు రైతులు ఎక్కువగా ఉన్నారని, అటువంటి ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీలను మూతపడడంతో రైతులు కష్టాల పాలయ్యారన్నారు. వైఎస్ఆర్ పార్టీ అనగానే అందరికీ గుర్తుకువచ్చేది ఇసుక మాఫియా, భూదందా, లిక్కర్ స్కామ్‌లు అని ప్రధాని విమర్శలు గుప్పించిన సందర్భంలో ప్రజలు కేరింతలు కొట్టారు. నింగినంటాయి. సుమారు అర్ధగంటకు పైగా సాగిన ప్రధాని ప్రసంగంలో రాష్ట్రంలో కూటమి, కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడితే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమని అన్నారు. మోదీ ప్రసంగం అనంతరం జరిగిన సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. చంద్రబాబు ప్రసంగంలో పదే పదే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేరును ప్రస్తావించడంతో సభకు హాజరైన జనం నుంచి విశేష స్పందన వచ్చింది. మోదీ, చంద్రబాబు ఉమ్మడి ఆధ్వర్యంలో జరిగిన సభ విజయవంతం అవడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది. కూటమి సభకు అనకాపల్లి కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నీ తానై వ్యవహరించి జనసమీకరణ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగబాబు, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, అరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, విజయనగరం టీడీపీ ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, జనసేన జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎలమంచిలి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్, పాయకరావుపేట టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత, చోడవరం అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గణబాబు, టీడీపీ సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, బుద్ద నాగజగదీశ్వరరావు, బత్తుల తాతయ్యబాబు, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు వైసీపీ ద్రోహం

... 7వ పేజీ తరువాయి

కలిశాయని, ఉత్తరాంధ్ర క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తంచేశారు. కొన ఊపిరితో ఉన్న రాష్ట్రానికి మళ్లీ ఆక్సిజన్ ఎక్కించాల్సి ఉందని, బాగు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ బృహత్తరమైన యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మంచి మెజారిటీతో గెలిపించాలి..

ఉత్తరాంధ్రలోని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చంద్రబాబునాయుడు కోరారు. సీఎం రమేశ్ రాజ్యసభ సభ్యునిగా పనిచేశాడని, వైసీపీ నుంచి పోటీ చేస్తున్న వ్యక్తికి భాష రాదని, ఢిల్లీలో వీధులు కూడా తెలియవన్నారు. ఢిల్లీ తెలిసిన వ్యక్తి, కేంద్ర పెద్దలతో సన్నిహితంగా ఉండే వ్యక్తిని గెలిపిస్తే పెట్టుబడులు వస్తాయన్నారు. విశాఖపట్నం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీభరత్‌ను, అరకులోయ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతను, విజయనగరం అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించాలని ఆయనకోరారు.

అదానీ పోర్టులో ప్రతిష్టంభన

... 7వ పేజీ తరువాయి

నెట్టింది. దీనిపై స్టీల్ యాజమాన్యం పెద్దగా స్పందించడం లేదు. పోర్టు ప్రతినిధులను నిలదీయడం లేదు. ముందు ఆపరేషన్లు ప్రారంభించి ఆ తరువాత చర్చలు జరపాలని హైకోర్టు ఆదేశించింది. దీనిని ఏ వర్గమూ పాటించడం లేదు.

పోర్టు ప్రతినిధులకు లేఖ

సమ్మె చేస్తున్న నిర్వాసిత కార్మికులను పోర్టు ప్రతినిధులు సోమవారం కార్యాలయానికి పిలిచి మాట్లాడారు. డిమాండ్లపై ఎటువంటి హామీ ఇవ్వలేదు. ఏమి కావాలో లేఖ ఇస్తే అహ్మదాబాద్‌లోని కేంద్ర కార్యాలయానికి పంపిస్తామని, అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు నడుచుకుంటామని చెప్పారు. దాంతో తమకు వేతనంగా ఒక్కొక్కరికి రూ.36 వేలుఇవ్వాలని, బేసిక్ పే రూ.15 వేలు చేయాలని వారు కోరారు.అలాగైతే పనులకు వస్తామని స్పష్టంచేశారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కావాలని గతంలో రూ.50 లక్షలు కోరి, ఆ తరువాత ఫైనల్‌గా రూ.35 లక్షలైతే అంగీకారమని చెప్పామని, ఇప్పుడూఅదే మాటపై ఉన్నామని, ఈరెండింటిలో ఏదైనా తమకు ఆమోదమేనని,ఏవిషయమూ చెబితే వెంటనేవిధుల్లోకి వస్తామని లేఖ సమర్పించారు.

రెగ్యులర్ ఉద్యోగులను రప్పించని యాజమాన్యం

పోర్టులో 1,500 మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. వారితో ఆపరేషన్లు నడపవచ్చు. కానీ యాజమాన్యం ఆ దిశగా చర్చలు తీసుకోవడం లేదు. వారంతా విధులకు వస్తామని చెబుతున్నా అంగీకరించడం లేదు. దాంతో వారు కూడా తమ వేతనాల సంగతి కూడాతేల్చాలని కోరుతున్నారు. వీరందరనీ సమావేశపరిచి అధికారికంగా చర్చలు జరపాల్సిన జిల్లా యంత్రాంగం ఏ ఒత్తిళ్లతో చొరవ చూపడం లేదో తెలియడం లేదు. నిర్లిప్తతవల్ల స్టీల్‌ప్లాంటు కోలుకోలేని నష్టాల్లో కూరుకుపోతోంది.

పెందుర్తిలోని ఓ ఇంట్లో రూ.9,99,500 స్వాధీనం

» ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్

పెందుర్తి, మే 6: ఎన్నికల నేపథ్యంలో ఓ ఇంట్లో ఉన్న రూ.9,99,500ను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (ఎఫ్ఎస్‌టీ) స్వాధీనం చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి సమీపంలోని లక్ష్మీపురంలో గల ఓ ఇంట్లో నగదు ఉంచినట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం ఎఫ్ఎస్‌టీకి సమాచారం అందించారు. ఈ మేరకు ఎఫ్ఎస్‌టీ అధికారి కొల్లి వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బంది లక్ష్మీపురంలో వ్యాపారవేత్త అయిన దంతులూరి ప్రశాంత్‌వర్మకు చెందిన ఇంట్లో తనిఖీలు చేపట్టారు. కప్ బోర్డులో భద్రపరిచిన బ్యాగును పరిశీలించగా అందులో రూ.9,99,500 నగదు ఉంది. అయితే ఈ నగదు తన మామ పదవీ విరమణకు సంబంధించినదని ప్రశాంత వర్మ తెలిపినా, అందుకు తగిన ఆధారాలను చూపకపోవడంతో సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును పెందుర్తి స్టేషన్‌కు అప్పగించారు. ఎఫ్ఎస్‌టీ అధికారి వెంకటరావు ఫిర్యాదు మేరకు సీఐ ఎల్.రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన నగదు రాజకీయ పార్టీకి చెందినదని నిర్ధారణ కాలేదని, రిటర్నింగ్ అధికారి (ఆర్వో) విచారణలో వివరాలు తెలుస్తాయని ఎఫ్ఎస్‌టీ అధికారి వెంకటరావు తెలిపారు.



వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, మే 6 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం సోమవారం వైభవంగా జరిగింది. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాత ఆరాధనల తరువాత ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ జరిపి అక్షితారోపణం నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు.

ముగిసిన తొలివిడత చందనం అరగదీత

సింహాచలం, మే 6 : వరాహలక్ష్మీనృసింహస్వామికి సమర్పించనున్న తొలివిడత చందనం అరగదీత సోమవారంతో ముగిసింది. దేవాలయ సిబ్బంది 18 మంది ప్రత్యేక శిలలపై సంప్రదాయ వస్త్రధారణలతో చందనం అరగదీశారు. తొలిరోజు 36 కిలోలు, రెండవ రోజు 45, మూడో రోజు 54 కిలోలు కలిపి మొత్తం 135 కిలోల చందనపు ముద్దను అరగదీశారు. దీన్ని ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి పద్మనిధిలో భద్రపరిచారు.

భక్తులకు ఎండల నుంచి ఉపశమనం

సింహాచలం, మే 6 : ఎండల తీవ్రత నేపథ్యంలో భక్తులకు చల్లదనం కల్పించేందుకు దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు సింహగిరిపై పలు చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడ షామియానాలు, రేకుల షెడ్లు, చలువ పందిర్లు వేయడంతో పాటు కాళ్లు కాలకుండా ప్రధాన రాజగోపురం ఎదురుగా, ఉచిత ప్రసాదం మార్గంలో, ఆలయంలోకి వెళ్లే ప్రవేశ మార్గాల వద్ద తెల్లటి కూల్ పెయింట్ వేస్తున్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆరిలోవ, మే 6 : చినగదిలిలోని నార్త్ షిర్డీ సాయిబాబా ఆలయం ఆవరణలో ఉన్న అంబికా సమేత మృత్యుంజస్వామి ఆలయం వార్షికోత్సవం పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా వేకువజామున స్వామివారికి పూజలు చేసిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. వేద పండితులు శ్రీకాంత వర్మ, ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. కార్యక్రమంలో అరిటికట్ల శ్రీనుస్వామి, ఆలయ ఛైర్మన్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుతో యువతకు ఉపాధి

ఆరిలోవ, మే 6 : హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు వల్ల యువత త్వరగా ఉపాధి అవకాశాలు పొందవచ్చునని ఇండియన్ నేవీ జాయింట్ కంట్రోలర్, ఎయిర్ స్టోర్స్ కమాండర్ ఎ. శ్రీహర్ష అన్నారు. సోమవారం చినగదిలి తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో డిప్లొమో ఇన్ క్యాటిరింగ్ అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసిన వారికి దేశ, విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో డిఫెన్స్ స్కూల్ ప్రొఫెసర్ ఉజ్వల్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రమణ, అధ్యాపకులు పార్థసారధి, శ్రీమతి కుమిదిని తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 22, వంకాయలు (తెలుపు) 14, వంకాయలు (నలుపు) 14, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజ్ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 140, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోస కాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	470
విజయనగరం	474
శ్రీకాకుళం	474

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	130
ఫారం ధర	--	150
విత్ స్కిన్	--	270
స్కిన్‌లెస్	--	280

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



9వ వార్డులో వెలగపూడికి హారతి ఇస్తున్న మహిళ



మద్దిలపాలెంలో ప్రచారం చేస్తున్న ప్రతాప్ రుద్ర

పేదల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం : వెలగపూడి

విశాలాక్షినగర్, మే 6 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తూర్పు నియోజకవర్గం కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. సోమవారం ఆయన 9వ వార్డులోని విశాలాక్షినగర్, ఎస్సీ, ఎస్టీ కాలనీ, సంజీవయ్యనగర్, ఇందిరాప్రియదర్శినిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే బీసీలకు రక్షణ ఉంటుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేయడంతో పాటు పలు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ఈమేరకు ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సోదరుడు సిద్ధార్థ, వల్లూరి రమేష్, బుడుమూరి గోవింద్, అక్కరబోయిన రాంబాబు, వేజెళ్ల సుబ్బరాజు, కాటూరి వీర్రాజు, భారతి, సత్య, బీజేపీ నాయకురాలు ఉమ్మడి సుజాత, జనసేన నాయకులు పాల్గొన్నారు.



23వ వార్డులో ప్రచారం చేస్తున్న వెలగపూడి సుజన

మద్దిలపాలెం : జీవీఎంసీ 23వ వార్డులోని మద్దిలపాలెం, రామాలయం ప్రాంతాల్లో వెలగపూడి సతీమణి సుజన, కుమారుడు ప్రతాప్ రుద్ర ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి వెలగపూడిని మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాలతో ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొలగాని పురుషోత్తం, బోస రాంబాబు, గాలి అప్పలరెడ్డి, పద్మజ, సీత, మాధురి పాల్గొన్నారు.

వెంకోజీపాలెం : తూర్పులో వెలగపూడి రామకృష్ణబాబును నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని 15వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ కోరారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల రవికుమార్, సీహెచ్ గోవింద్, నరేంద్ర, కె. మహేష్, కర్రి గౌరీ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, సోని పాల్గొన్నారు. అలాగే 16వ వార్డు ఇసుకతోట ప్రాంతంలో నారు గోపి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ముగడ వాసు, పల్లా ఉమారాణి, జి. అప్పన్న, మొల్లి శంకర్, బంగార్రాజు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని టీడీపీ నాయకుడు పీతల అవినాష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు చినవాల్తేరు, పీతలవీధిలో పర్యటించారు. ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబును, ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి మోహన్, నక్కన వినయ్, చిన్ని కోయ్య శ్రీను, సమ్ము పాల్గొన్నారు.



ఆనందపురం ప్రచార సభలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు



రుషికొండ ప్రచారంలో మాట్లాడుతున్న బొత్స ఝాన్సీ , పక్కన శ్రీనివాసరావు

మరోసారి ఆశీర్వదించండి : ముత్తంశెట్టి

ఆనందపురం, మే 6 : వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిందని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన బిపివి కళ్లాలు, పందలపాక, ముకుందపురం,ముచ్చర్ల పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా జగన్ పరిపాలన సాగిందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి పథకాన్ని నూటికి నూరుశాతం అమలు చేసి, దేశానికే ఆదర్శ సీఎంగా నిలిచారన్నారు. కుల మత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాలు అందజేశామని చెప్పారు. మళ్లీ అదే అభివృద్ధి జరగాలంటే వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి పేదవాడి అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబాలే తన కుటుంబాలుగా భావించి పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను చేసిన అభివృద్ధిని, ప్రజలను నమ్ముకుని వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఆదరించాలని కోరారు. కాగా అన్ని గ్రామాల్లోనూ ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బంటుపల్లి శారద శ్రీనివాసరావు, దవళ నాగేశ్వరరావు, కలిమి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



రుషికొండలో ప్రచారం చేస్తున్న అవంతి శ్రీనివాసరావు

సాగర్‌నగర్ : విశాఖ పరిపాలనా రాజధాని అయితే ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనం ఉండదని వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. సోమవారం ఆమె ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి రుషికొండ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తేనే విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. నగరానికి 150 ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్లోబల్ ఇండస్ట్రీలు వస్తాయన్నారు. ఐటీ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్స్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఇన్నార్ బిట్ మాల్ వంటివి ఇప్పటికే వచ్చాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే తనను ఎంపీగా, ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును గెలిపించాలని కోరారు. ముత్తంశెట్టి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో కనివిని ఎరగని అభివృద్ధి జరిగిందన్నారు. ఐదేళ్లు ప్రజల మధ్య వుంటూ ప్రజా సేవ చేశానని చెప్పారు. కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెన్నా దాసు, కోలా గురువులు, పోలిరెడ్డి, లొడగల రామ్మోహన్, చెన్నా ఎల్లయ్య పాల్గొన్నారు.

కుర్రపల్లిలో ఇంటింటా ప్రచారం

పద్మనాభం : మండలంలోని కుర్రపల్లి గ్రామంలో వైసీపీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు సోమవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కె. రాంబాబు గత ఐదేళ్లలో ముత్తంశెట్టి చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా సహాయ కార్యదర్శి అముజూరు అప్పారావు, పాల్గొన్నారు.



ఆరిలోవ : వైసీపీలో చేరిన వారితో ఎంవీవీ సత్యనారాయణ



9వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సతీమణి నాగజ్యోతి

వైసీపీ వస్తే విశాఖ నుంచే పాలన : ఎంవీవీ

ఎంవీపీ కాలనీ, మే 6 : వైసీపీ వస్తే ముఖ్యమంత్రి జగన్ విశాఖ నుంచే పరిపాలన సాగిస్తారని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు.సోమవారం ఆయన 18 వార్డు పరిధిలోని ఎంవీపీ కాలనీలో సిద్ధం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పులో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకవస్తే అందరికీ మేలు జరుగుతుందన్నారు.

పలువురి చేరిక

ఆరిలోవ : జీవీఎంసీ 13వ వార్డులోని 40 గజాల ప్రాంతానికి పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరారు. వారికి ఎంవీవీ సత్యనారాయణ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ వార్డు అధ్యక్షుడు కెల్ల సత్యనారాయణ, ఎస్సీ సెల్ కార్యదర్శి పిల్లి వీర్రాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

విశాలాక్షినగర్ : పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందని ఎంవీవీ సత్యనారాయణ సతీమణి నాగజ్యోతి అన్నారు. ఆమె 9వ వార్డులోని దయాల్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ అధికారం చేపట్టాలంటే మహిళలు వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈమేరకు ఇంటింటికి వెళ్లి వైసీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ స్వాతిదాస్, ముళ్లపూడి జ్ఞానిత, గన్నమనేని పద్మ, మందాడి రాధిక,నందిని, సీతామహాలక్ష్మీ, జి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పోరాట కమిటీ నాయకుల ముందస్తు అరెస్టు

కూర్మన్నపాలెం, మే 6 : అనకాపల్లిలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరైన నేపథ్యంలో కూర్మన్నపాలెంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులను పోలీసులు ముందస్తు చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కార్మిక నాయకులను అదుపులోకి పెందుర్తి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఉక్కు పోరాట కమిటీ నాయకుడు ఆదినారాయణ మాట్లాడుతూ త్యాగాలతో సాధించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ కానివ్వబోమని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే తమ ధ్యేయమన్నారు. కార్మిక పోరాటాలను అణచివేతకు కేంద్రం ఎన్ని కుట్రలు చేసినా నేలకు కొట్టిన బంతుల్లా కార్మికులు ఉవ్వెత్తున పైకిలేస్తారన్నారు. మోదీ ప్రభుత్వం లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ రంగాలను విక్రయించేందుకు సిద్ధపడడం దారుణమన్నారు.

ఎల్లపువానిపాలెంలో 'గంటా' సతీమణి ప్రచారం

గోపాలపట్నం, మే 6: ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 89వ వార్డు పరిధి ఎల్లపువానిపాలెంలో టీడీపీ భీమిలి నియోజకవర్గ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సతీమణి శారద సోమవారం రాత్రి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కోరారు. భీమిలి నియోజకవర్గ అభివృద్ధికి గంటా శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారన్నారు కూటమి అభ్యర్థుల విజయానికి కూటమి నేతలు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన పలువురు మహిళలకు టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, నాయకులు కె.సతీశ్‌కుమార్, బొడ్డేటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గంటా శారద



గొట్టిపల్లిలో ఉపాధి కూలీలతో గంటా రవితేజ, భరద్వాజ్

కూటమి పాలనతో పేదలకు మేలు

ప్రచార సభల్లో గంటా రవితేజ

భీమునిపట్నం, మే 6 : విశాఖ ఎంపీ, భీమిలి అసెంబ్లీ కూటమి అభ్యర్థులు శ్రీభరత్, గంటా శ్రీనివాసరావుకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు సోమవారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపల్లి గ్రామంలో గంటా రవితేజ, శ్రీభరత్ సోదరులు ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. రాష్ట్రం బాగు కోసం ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

సింహాచలం : భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు మద్దతుగా 98వ వార్డులో నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. కార్పొరేటర్ పివి నరసింహం, పలువురు నేతలు సింహాచలనగర్ (చాకిరేవు కొండ) ప్రాంతంలో ప్రచారం చేయగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు, తదితరులు సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ప్రచారం నిర్వహించారు. అలాగే వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, అడివివరం సొసైటీ అధ్యక్షుడు బంటుబిల్లి మహేష్ తదితరులు సింహగిరిపై ప్రచారం చేపట్టారు.

మధురవాడ : ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును, ఎంపీగా శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు కోరారు. ఏడో వార్డు మధురవాడ వాంబేకాలనీలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు ఆధ్వర్యంలో వారు ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంలతో ప్రజల వద్దకు వెళ్లి సైకిల్ గుర్తును చూపించి, ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగోతి సూర్యప్రకాశరావు, కానూరి అచ్చుతరావు, నాగోతి నరసింహనాయుడు, పోతిన నాయుడు, నాగోతి శివాజీ, బయపల్లి శ్రీరామమూర్తి, మామిడి దుర్గారావు, భవానీ, పోతిన బాలాజీ, పోతిన సోంపాత్రుడు, తదితరులు పాల్గొన్నారు. అలాగే టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో సింహాద్రి అప్పన్నకు మొక్కుకున్నారు. ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు, ఎంపీగా శ్రీభరత్‌కు అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని స్వామివారిని కోరుకున్నట్టు శివాజీ తెలిపారు.కార్యక్రమంలో కాశి, వరలక్ష్మి, ఎన్.లక్ష్మి, హసీనా, అచ్చుతరావు, లీల, కుమారి, సంతోషి, భారతి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

పద్మనాభం (రూరల్) : వైసీపీ ఐదేళ్ల పాలనలో అంతులేని అవినీతి జరిగిందని రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి విమర్శించారు. సోమవారం ఆమె అయినాడ, యాతపేట, సత్యనారాయణపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గంటా శ్రీనివాసరావును గెలిపించాలని కోరారు.

కొమ్మాది : గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌కు మద్దతుగా శ్రీభరత్ సోదరుడు భరద్వాజ్, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రచారం నిర్వహించారు. కొమ్మాది జంక్షన్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ, బీటీఎస్ అపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నమ్మి శ్రీను, బోయి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని గంటా రవితేజ అన్నారు. పాండ్రంగి పంచాయతీ సామయ్యవలస, మునివానిపాలెం, ఏనుగులపాలెం గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో యువత భవిష్యత్తు అంధకారమైందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబుకు పట్టం కట్టాలని కోరారు. భీమిలితో పాటు విశాఖను ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేయడానికి గంటా శ్రీనివాసరావు, ఎం.శ్రీభరత్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. వారిద్దరికీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు, మాజీ ఎంపీపీ లీలావతి, నాయకులు రామరాజు, రవి, బీజేపీ నాయకులు మహంతి అప్పలరమణ, జనసేన మండల అధ్యక్షుడు రామస్వామినాయుడు పాల్గొన్నారు.



వాంబేకాలనీలో ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు



కార్పెంటర్స్ కాలనీలో ప్రచారం చేస్తున్న మొల్లి లక్ష్మణరావు, తదితరులు

ఎన్నికల విధుల్లో అప్రమత్తం : కలెక్టర్

సిరిపురం, మే 6 : ఎన్నికల విధుల్లో పీఓలు, ఏపీఓలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మల్లికార్జున సూచించారు. సోమవారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల పరిధిలో విధులు చేపడుతున్న పీఓలు, ఏపీఓలకు రెండో విడత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే తొలి విడత శిక్షణ అందించామని, అధికారులు ఓపికతో పోలింగ్ రోజున ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీ కె. మయూర్ అశోక్,ఎస్ఐసీ డీఐవో చంద్రశేఖర్, అసిస్టెంట్ డీఐవో పాషా, ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల ఆర్‌వోలు పాల్గొన్నారు.

చందనోత్సవం ఏర్పాట్లు పరిశీలన

సింహాచలం, మే 6 : సింహగిరిపై ఈనెల 10న జరిగే వరాహలక్ష్మీనృసింహస్వామి చందనోత్సవం ఏర్పాట్లపై దేవదాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కరికల వలవన్ అధికారులతో సోమవారం సమీక్షించారు. తొలుత ఆయన సింహాద్రినాథుని దర్శనానికి రాగా ఈఓ శ్రీనివాసమూర్తి ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అంతరాలయంలో స్వామివారి దర్శనం అనంతరం ఉత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం దేవస్థానం అధికారులతో సమావేశమై ఉత్సవం విజయవంతానికి రూపొందించిన ప్రణాళికలను పరిశీలించి, చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈఏడాది ఉత్సవంలో సామాన్య భక్తులందరికీ స్వామివారి నిజరూప దర్శనం కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. క్యూల నిర్వహణ, తాగునీరు, పారిశుధ్యం, వసతుల కల్పన, రవాణాపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, దేవదాయ శాఖ ఆర్‌జేసీ విజయ్‌రాజ్, డీసీ సుజాత, ఏసీ శిరీష పాల్గొన్నారు.



కప్ప స్తంభం వద్ద దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వలవన్

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఉమ్మడి విశాఖపట్నం
10 మంగళవారం 7 మే 2024



ప్రభుత్వం మారితేనే మంచిది...

గత ఎన్నికల్లో వైసీపీకి ఓటేశాం...
ఈ ఐదేళ్లలో మా సమస్యలు పట్టించుకున్న పాపానపోలేదు

- కనీసం గ్రామానికి రహదారి సౌకర్యం కూడా కల్పించలేదు
- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు కూడా లేవు
- ఒక్కరికీ పక్కా ఇల్లు లేదు... అంతా పాకల్లోనే ఉంటున్నాం
- అమ్మఒడి, చేయూత లాంటి పథకాలేవీ అందలేదు
- ఇప్పటివరకూ ఓటు అడిగేందుకు ఎవరూ రాలేదు
- అధికార పార్టీ నాయకులు వస్తే సమస్యలపై నిలదీద్దామనుకున్నాం
- గూడెంకొత్తవీధి మండలం శివారు కొమ్ముసంపంగి గిరిజనుల మనోగతం
- అడవి బిడ్డల్లో వైసీపీపై అసంతృప్తి సెగలు

"జగన్ పథకాలు అందడం లేదు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేశాం, ఐదేళ్లలో మా సమస్యలు పట్టించుకున్నది లేదు, ప్రభుత్వం మారితే బాగుంటుందని అనుకుంటున్నాం"... అంటున్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి పంచాయతీ శివారు కొమ్ము సంపంగి గిరిజనులు. ఎన్నికల నేపథ్యంలో శివారు గిరిజన గ్రామాల ఆదివాసీల నాడి పట్టుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు కొమ్ముసంపంగి గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. ఈ గ్రామం గూడెంకొత్తవీధి-కొయ్యూరు మండలాల్లో సరిహద్దు ప్రాంతాల్లో ఉంది. గ్రామంలో 30 ఆదివాసీ కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఓటు హక్కు కలిగినవారు 60 మంది ఉన్నారు. వారిలో ఐదుగురు యువకులు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గ్రామంలో సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల గురించి ఉవ్వురు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

గ్రామానికి బీఎల్‌వో వచ్చి మే 13న ఓటు వేయాల్సి ఉంటుందని చెప్పాడు. మేమంతా ఓటు వేయాలని నిర్ణయించుకున్నాం. గ్రామానికి ఇంతవరకూ వైసీపీ, టీడీపీ, ఇతర నాయకులు ఎవరూ రాలేదు. వైసీపీ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పథకాల గురించి విన్నాం. మా గ్రామంలో అయితే ఏ ఒక్కరికీ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. వైసీపీ నాయకులు గ్రామానికి వస్తే ఐదేళ్లుగా మా సమస్యలు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించాలని ఎదురుచూస్తున్నాం. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పేందుకు నాయకులు రాలేదు. మేనిఫెస్టో విడుదల చేసినట్టు తెలియదు. వైసీపీ ప్రభుత్వ పాలన ఐదేళ్లు చూశాము. మా సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ఏ నాయకుడూ రాలేదు. ప్రభుత్వ పథకాల కోసం పలుమార్లు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోలేదు. ప్రభుత్వం మారితే మంచిదని భావిస్తున్నాము. ఇంతవరకు ఎవరికి ఓటు వేయాలనేది నిర్ణయించుకోలేదు. మా గ్రామానికి వచ్చి మా సమస్యలు తీరుస్తామని ఎవరు హామీ ఇస్తే ఆ పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నాము. జగన్ పాలన చూశాం కాబట్టి మళ్లీ వైసీపీకి ఓటు వేయకూడదని అభిప్రాయంతో ఎక్కువ మంది ఉన్నారు.


సాగు భూములకు పట్టాలు లేక రైతు భరోసా అందని గిరిజనులు

సమస్యల వలయంలో కొమ్ముసంపంగి..

మా గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఏ ఒక్క కుటుంబానికి పక్కా గృహం లేదు. గ్రామస్థులమంతా పాకల్లోనే నివాసం ఉంటున్నాము. గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు లేవు. బడిఈడు పిల్లలు 20 మంది, అంగన్‌వాడీ వయస్సు పిల్లలు 12 మంది ఉన్నారు. బడి ఈడు పిల్లలు చదువుల కోసం 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాములాయి గ్రామానికి వెళ్లాల్సి వస్తుంది. వర్షాకాలం పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో అంగన్‌వాడీ పిల్లలకు ఏనాడూ పోషకాహారం వండి పెట్టింది లేదు. సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోనున్న కంపుమానుపాకలు అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త నెలకు సరిపడిన సరకులను ఒకేసారి పంపిణీ చేస్తుంది. మహిళలు కంపుమానుపాకలు వెళ్లి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన నెల సరకులు తెచ్చుకుంటున్నారు. గ్రామానికి రహదారి సదుపాయం లేదు. ఈ గ్రామాన్ని కలుపుతూ పాములాయి జంక్షన్ నుంచి పుట్టకోట వరకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకం ద్వారా 2020 నవంబరులో తారు రోడ్డు మంజూరైంది. నిర్మాణాలకు రూ.13.66 కోట్లు కేటాయించారు. ఈ రహదారి 2021 నవంబరు నాటికి పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ నిధులు విడుదల కాకపోవడం, వైసీపీ పాలకులు పట్టించుకోకపోవడం వల్ల నేటి వరకు పనులు పూర్తికాలేదు. కాంట్రాక్టర్ కొంత వరకు మెటల్ వేసి అర్ధంతరంగా నిలిపివేశారు. దీంతో గ్రామానికి ద్విచక్ర వాహనాలు అతికష్టంపై వస్తున్నాయి. ఇతర వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే పరిస్థితి లేదు. గ్రామంలో ఒక్క కుటుంబానికి కూడా టీవీ లేదు. సెల్ సిగ్నల్స్ అందుబాటులో లేవు. గ్రామానికి చెందిన గిరిజనులు సంతకు జీకే వీధి వస్తేనే బాహ్యప్రపంచం విషయాలు తెలుస్తాయి. లేదంటే ఎవరైనా గ్రామానికి వచ్చిన వర్తకుల ద్వారా బయట విషయాలు తెలుసుకుంటున్నాము.

● చింతపల్లి/గూడెంకొత్తవీధి


కొమ్ముసంపంగిలో బడి ఈడు, అంగన్‌వాడీ పిల్లలు

అసంపూర్తిగా రహదారి



2020లో పాములాయి నుంచి మా గ్రామం మీదుగా రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. రహదారి వస్తుందని సంబరపడిపోయాము. 2021 నుంచి నేటి వరకు పనులు జరగడంలేదు. రహదారి నిర్మాణం ఎందుకు నిలిచిపోయాయో తెలియడంలేదు. రహదారి పూర్తి చేయాలని మండల పరిషత్ అధికారులకు విన్నవించుకున్నాం. ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. రహదారిలేక చాలా ఇబ్బందిపడుతున్నాం. జీకే వీధికి కాలినడకన వెళ్లాల్సి వస్తుంది.

- సీందేరి కొండ్రు, కొమ్ము సంపంగి.

అమ్మఒడి అందడం లేదు



నా కూతురు పాములాయి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతుంది. నాలుగేళ్లుగా అమ్మఒడి వస్తుందని చెప్పారు. ఒక్క ఏడాది కూడా రాలేదు. గ్రామ సచివాలయాలనికి వెళ్లి పలుమార్లు దరఖాస్తులు ఇచ్చాము. చదువుకుంటున్న పిల్లలకు అమ్మఒడి ఇస్తున్నారని చెబుతున్నా మా గ్రామంలో తల్లులకు అందడం లేదు.

- వంతల చిలక, కొమ్ముసంపంగి

అందని రైతు భరోసా..

గ్రామంలో కేవలం ఏడుగురికి మాత్రమే భూమి పట్టాలు ఉన్నాయి. 23 మంది రైతులకు పట్టాలు లేవు. పట్టాలు కలిగిన ఏడుగురిలో ఐదుగురికి రైతు భరోసా నిధులు అందుతున్నాయి. మరో ఇద్దరికి అందడం లేదు. ఇతర రైతులకు పట్టాలు లేకపోవడం వల్ల రైతు భరోసాకు దూరంగా ఉన్నారు. అటవీ హక్కుల పట్టాలు అందజేస్తామని గత ఐదేళ్లలో మూడు సార్లు సర్వే చేశారు. అయితే నేటికి ఒక్క రైతుకు కూడా పట్టాలు అందజేసిన దాఖలాలు లేవు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో మంచినీరు, విద్యుత్ సదుపాయం..

కొమ్ముసంపంగి గ్రామానికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016లో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించారు. అప్పటివరకు ఆదివాసీలు కిరోసిన్ దీపాల వెలుగులోనే జీవనం సాగించాము. 2018లో సోలార్ విద్యుత్ స్థానంలో గ్రిడ్ విద్యుత్ సదుపాయం కల్పించారు. అదే ఏడాది గ్రావిటీ పథకం నిర్మించి పబ్లిక్ కొళాయిలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం స్థానిక ఆదివాసీలకు మంచి నీటి సమస్యలేదు.

వైసీపీ హయాంలో ప్రభుత్వ పథకాలకు దూరంగా..

గ్రామానికి చెందిన ఆదివాసీల్లో అర్హులైన ఎనిమిది మంది మహిళలు ఉన్నప్పటికీ చేయూత నగదు అందడం లేదు. ఇద్దరు మహిళలకు ఈ ఏడాది చేయూత మంజూరైనట్టు పేర్లు వచ్చినప్పటికీ నగదు బ్యాంక్ ఖాతాలో జమ కాలేదు. ఆరుగురు తల్లులకు అమ్మఒడి పథం అందడం లేదు. పలు మార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ అమ్మఒడి రావడం లేదని ఆదివాసీ మహిళలు చెబుతున్నారు. కొత్తగా పెళ్లికాబడిన ఐదు కుటుంబాలకు రేషన్ కార్డులులేవు.

వైసీపీ ప్రభుత్వం మారాలి



గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేశాం. ఐదేళ్లుగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికి ఏనాడూ ఆ పార్టీ నాయకులు, అధికారులు గ్రామానికి వచ్చి అడిగి తెలుసుకున్నది లేదు. మా నాన్న వంతల సత్యనారాయణకు పట్టా ఉన్నప్పటికీ రైతు భరోసా రావడం లేదు. ప్రభుత్వం మారితేనైనా మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నాం.

- వంతల దాసు, కొమ్ముసంపంగి

ఐదేళ్లలో ఒక్కసారి కూడా చేయూత అందలేదు



నా వయస్సు 48 సంవత్సరాలు, చేయూత కోసం ఐదేళ్లుగా దరఖాస్తు చేస్తున్నాను. ఒక్క ఏడాది కూడా వచ్చిందిలేదు. ఈ ఏడాది నాపేరు చేయూతలో వచ్చిందని గ్రామ సచివాలయం ఉద్యోగులు చెప్పారు. ఇంత వరకూ నగదు బ్యాంకు ఖాతాలో జమకాలేదు. మా సమస్య పట్టించుకోని వైసీపీకి ఎందుకు ఓటు వేయాలి.

- సిందేరి బందో, కొమ్ముసంపంగి

పట్టాలిస్తామని మూడుసార్లు సర్వే చేశారు



నాకు నాలుగు ఎకరాల సాగు భూమి ఉన్నది. సాగు పట్టా లేదు. పట్టాల కోసం పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాము. రెవెన్యూ అధికారులు మూడుసార్లు వచ్చి సర్వే చేశారు. పట్టాలు వస్తున్నాయని వీఆర్వో చెబుతున్నప్పటికీ ఇంతవరకు మాకు అందలేదు. పట్టాలు లేకపోవడం వల్ల రైతు భరోసా అందడం లేదు.

- వంతల రాము, కొమ్ముసంపంగి

మా సమస్యలు పరిష్కరించే వారికే ఓటు



మా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చేవారికే ఓటు వేస్తాం. మా కుటుంబానికి రేషన్ కార్డులేదు. పలు మార్లు దరఖాస్తు చేశాము. ఇంతవరకూ మంజూరుకాలేదు. ఐదేళ్లు వైసీపీ పాలన చేశాము. మా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చే కొత్త పార్టీలకు ఓటు వేస్తాము.

- పాంగి చంద్ర, పాంగి టిక్కాయి, కొమ్ముసంపంగి

ఓటరు మాట

ధరలు దిగి రావాలి



ప్రస్తుతం నిత్యావసరాలతో పాటు అన్ని వినియోగ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు బతుకు భారమవుతోంది. ధరలు తగ్గిస్తామని గతంలో మాటిచ్చిన ప్రతినిధులు అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. ఇప్పుడు సమయం మనది. ఓటర్లు చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపించుకోవాలి. మాటిచ్చి అమలు చేయగల సత్తా ఉన్న నేతలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. ప్రజా సంక్షేమపై ఆలోచనలున్న నాయకులకు ఓటు వేసి చట్టసభలకు పంపాలి. - సుజాత పూజారి, మాధవధార

తాయిలాలకు లొంగొద్దు



ప్రజావసరాలు గుర్తించి, వాటిపై చట్టసభల్లో గళం విప్పగల నాయకులను ఎన్నుకోవాలి. పదవి, పలుకుబడి, సంపాదన కోసం రాజకీయాల్లోకి వచ్చిన వారికి, గతంలో చట్టసభల్లో మౌనంగా ఉన్న వారికి ఓటు వేయడం నిరర్ధకం. లోక్‌సభ, శాసనసభలకు పోటీ చేసే వారిలో సమర్థులను గెలిపించాలి. ప్రలోభాలు, తాయిలాలకు లొంగి అనర్హులకు ఓటువేస్తే మరో ఐదేళ్లు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటువేయాలి

- ఉమ్మిడి దేవుడు, పెదగంట్యాడ

మంచి నేతలను ఎన్నుకుందాం



శాసనసభలో జరుగుతున్న చర్చల్లో ప్రజలకు ఉపయోగపడేవి లేవు. నేతలు పరస్పరం విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. చట్టసభల్లో హుందాగా వ్యవహరిస్తూ ప్రజాసమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను అన్వేషించే అనుభవం ఉన్న నాయకులను ఎన్నుకోవాలి. ఐదేళ్లకోసారి వచ్చే అద్భుత అవకాశాన్ని భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా వినియోగించుకుందాం. అందరం ఓటువేసి మంచి నాయకులను ఎన్నుకుందాం.

- గరికిన రత్న, భీమిలి

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫొటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

సర్ విజ్జీ... మన ఎంపీ!

- 1962లో విశాఖ నుంచి లోక్‌సభకు ఎన్నిక
- విజయనగరం సంస్థానాధీశుడు పీవీజీ రాజుకు చిన్నాన్న
- 1954లోనే బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు
- క్రికెట్‌కు గౌరవం తీసుకువచ్చిన భారత్ కెప్టెన్

మీకు తెలుసా!

క్రికెట్ అంటే వెంటనే గుర్తుకొచ్చే పేరు సర్ విజ్జీ.. ఈయన ఎవరో కాదు విజయనగరం సంస్థానాధీశుడు పీవీజీ రాజుకు స్వయంగా చిన్నాన్న. చిన్నప్పటినుంచి బెనారస్‌లో పెరిగిన ఈయన పూర్తిపేరు పూసపాటి విజయానందగజపతిరాజు ఉరఫ్ మహారాజకుమార్ (విజ్జీ). 1926లో సొంతంగా క్రికెట్ జట్టును ఏర్పాటు చేసుకుని ప్రతిభ చూపిన విజ్జీ 1938లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. దేశంలో క్రికెట్‌కు తగిన గౌరవం, ఖ్యాతిని కల్పించడంలో విశేషంగా కృషి చేశారు. దీంతో బీసీసీఐ ఇతనిని 1952లో బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా నియమించింది. ఆ తరువాత 1954 నుంచి 1957 వరకు మూడేళ్లపాటు ఈయన బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేశారు. ఆ సమయంలో దేశంలో క్రికెట్‌కు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు ఎంతోమంది క్రీడాకారులను వెలికితీసి, భారత జట్టుకు అందించారు. కాగా 1962 ఎన్నికల సమయానికి విజ్జీ విశాఖలోనే ఉండేవారు. దీంతో ఆయనను విశాపట్నం లోక్‌సభ స్థానం నుంచి పోటీచేయాలని పీవీజీ రాజు పట్టుబట్టారు. ఆ ఎన్నికల్లో భీమిలి నుంచి శాసనసభకు పోటీ చేసేందుకు పీవీజీ ఆసక్తి కనబరచడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విజ్జీ లోక్‌సభకు పోటీచేసి విజయం సాధించారు. అయితే పూర్తికాలం పదవిలో కొనసాగకుండానే 1965లో ఆయన కన్నుమూశారు. క్రికెట్‌కు వన్నెతెచ్చిన సర్ విజ్జీ విశాఖ ఎంపీగా కూడా పనిచేశారనే విషయం నేటి తరంలో చాలామందికి తెలియని విషయమే.


పూసపాటి విజయానంద గజపతిరాజు (విజ్జీ)

● భీమునిపట్నం రూరల్

జమిలి ఎన్నికల్లో ఏకపక్షమే!

- పెందుర్తి ఓటర్ల తీర్పు
- ఒరవడికి ఒక్కసారే బ్రేక్..

అసెంబ్లీ, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించినసందర్భంలో పెందుర్తి ఓటర్లు ఏకపక్షంగానే తీర్పునిస్తున్నారు. అసెంబ్లీ నియోజవర్గంగా 1977లో ఏర్పడిన పెందుర్తి విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉండేది. 1989లో ఒకేసారి జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెందుర్తి నుంచి కాం గ్రెస్ పార్టీ అభ్యరిగా పోటీచేసిన గుడివాడ గురునాథరావు విజయం సాధించారు. అదే సమయంలో విశాఖ ఎంపీగా పూసపాటి ఉమాగజపతిరాజు ఎన్నికయ్యారు. 1999లో జరిగిన జమిలి ఎన్నికల్లోనూ ఇదే పంథా కొనసాగింది. టీడీపీ నుంచిపెతకంశెట్టి గణబాబు ఎమ్మెల్యేగా, ఎంవీవీఎస్ మూర్తి ఎంపీగా విజయం సాధించారు. 2004లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసిన తిప్పల గురుమూర్తిరెడ్డి శాసనసభ్యుడిగా, నేదురుమల్లి జనార్దనరెడ్డి విశాఖ ఎంపీగా విజయబావుటా ఎగురవేశారు.

పునర్విభజన తరువాత తారుమారు

పునర్విభజన తరువాత పెందుర్తి శాసనసభ నియోజకవర్గం అనకాపల్లి లోకసభ పరిధిలోకి వచ్చింది. 2009లో అనకాపల్లి నుంచి లోకసభకు కాంగ్రెస్ ఎంపీగా సబ్బంహరి గెలుపొందగా, పెందుర్తి నుంచి ప్రజారాజ్యం పార్టీ నుంచి పంచకర్ల రమేశ్ బాబు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత మళ్లీ పాత పంథా కొనసాగింది. 2014లో జరిగిన జమిలి ఎన్నికల్లో ఎంపీగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెందుర్తి నుంచి ఎమ్మెల్యేగా బండారు సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు. 2019లో వైసీపీ నుంచి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఎమ్మెల్యేగా గెలుపొందగా, అనకాపల్లి ఎంపీగా వైసీపీ అభ్యర్థి భీశెట్టి సత్యవతి విజయం సాధించారు. తాజాగా కూటమి నుంచి పెందుర్తి అభ్యర్థిగా పంచకర్ల రమేశ్‌బాబు(జనసేన), అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్(బీజేపీ), వైసీపీ పెందుర్తి అభ్యర్థిగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ వైసీపీ అభ్యర్థిగా బూడి ముత్యాలునాయుడు బరిలిలో ఉన్నారు. ఈ సారి పెందుర్తి ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారోనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

● పెందుర్తి


పెందుర్తి జంక్షన్

సర్పంచ్ స్థాయి నుంచి చట్ట సభలోకి...

సబ్బవరం మండలం నుంచి ఇద్దరు

సబ్బవరం మండలం నుంచి ఇద్దరు సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. అందులో ఒకరు గొటివాడ గ్రామానికి చెందిన సాలపు చినఅప్పలనాయుడు, మరొకరు మొగలిపురానికి చెందిన గండి బాబ్జీ...


గొటివాడకు చెందిన మాజీ ఎమ్మెల్యే, దివగత సాలాపు


మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ

సాలపు చినఅప్పలనాయుడు...

మండలంలోని గొటివాడ కుగ్రామం. ఆ గ్రామానికి చెందిన స్వర్గీయ సాలాపు చిన అప్పలనాయుడు పూర్వీకులు మయన్మార్‌లో స్థిరపడ్డారు. ఆయన అక్కడే జన్మించారు. 1943లో మయన్మార్ నుంచి గొటివాడ వచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై చినఅప్పలనాయుడు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం 1956లో ఫిర్కా డెవలప్‌మెంట్ అధికారిగా, మండల అభివృద్ధి సలహా మండలి ఛైర్మన్‌గా పనిచేశారు. 1959లో గొటివాడ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా పనిచేస్తూ..1959లో సమితి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1961లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1962 ఎన్నికల్లో పరవాడ నియోజకవర్గం సీటు ఆశించారు. అది స్థానం వేరొకరికి ఇవ్వడంతో చినఅప్పలనాయుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత ఆయన్ను కాంగ్రెస్ మళ్లీ పార్టీలో చేర్చుకుంది. ఆ విధంగా ఆయన చట్ట సభల్లోకి అడుగుపెట్టారు. 1984లో చినఅప్పలనాయుడును కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. 1984 వరకూ ఆ పదవిలో కొనసాగారు. చిన అప్పలనాయుడు 2007లో కన్నుమూశారు.

ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు కృషి

అప్పట్లో పరవాడ నియోజవర్గంలో ఒకే ఒక జెడ్పీ హైస్కూల్ ఉండేది. అదీ సబ్బవరంలో ఉండేది. ఈ హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసేందుకు చినఅప్పలనాయుడు కృషిచేశారు. కళాశాల ఏర్పాటుకు కార్పస్ ఫండ్ కట్టాల్సి రాగా తన సొంత సొమ్ము చెల్లించారు. కొంతకాలం కళాశాల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. అలాగే స్వగ్రామంలో సొంత భూమి 10 సెంట్లు దానం చేసి ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు కృషిచేశారు. పాల సొసైటీ ఏర్పాటుకు 10 సెంట్లు ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా మరో నాయకుడు బొండా అచ్చన్నతో కలసి సబ్బవరంలో పీఏసీఎస్ ఏర్పాటుకు ఎకరా స్థలం దానంగా ఇచ్చారు. సమితి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో గ్రామానికి ఒకేసారి 209 ఇళ్ల మంజూరు చేయించారు.

గండి బాబ్జీ...

మండలంలోని మొగలిపురంలో పుట్టిన గండి బాబ్జీ న్యాయ విద్యను అభ్యసించారు. న్యాయవాది వృత్తిలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తుండేవారు. మొగలిపురానికి ఉప సర్పంచ్‌గా, సర్పంచ్‌గా పనిచేశారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు శిష్యుడుగా గుర్తింపుపొందారు. 2004లో పరవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన చొరవతో సబ్బవరానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరయింది. ప్రస్తుతం గండి బాబ్జీ తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నారు.

● సబ్బవరం